THE ANDHRA PATRIKA-MADRAS.

సిద్ధముగ నున్నవి! సిద్ధముగ నున్నవి!
టామ్ సాయర్
(మార్క్ ట్వేన్) వెల 2-0-0
అనువాదం : నండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం : నూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

318294

Regd. No M, 1118 సంపుటం 39. సంచిక 133 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. బుధవారం 13-8-1952 వెల 1 అణాలు. షూలీ 0-1-2.

కేంద్రంలో ఇద్దరు కొత్త క్యాబినెట్ మంత్రులు, 10 మంది డిప్యూటీలు

అరు నెలల పాటు పర్షియా ప్రధానికి సర్వాధికారాలు

పర్షియన్ పార్లమెంటు ఎగువసభ సమ్మతి

టెహరాన్, ఆగస్టు 11: పర్షియా ప్రధాని మొసాదిక్‌కు ప్రభుత్వ పరిపాలనా వ్యవహారములలో సర్వాధికారములను 6 మాసాలవరకు యిస్తూ పర్షియా పార్లమెంటు శాసనసభ ఒక చట్టమును ఆమోదించింది. ఈ చట్టమునే ఎగువ పథమైన సెనేటు నేడు ఆమోదించింది.

కాని అటువంటి సర్వాధికారములను ఒక్క వ్యక్తి యివ్వడం చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తూ ప్రధాన మంత్రియొక్క అల్లుడైన మాతీన్ దఫ్తారీయున్నూ మరొక సెనెటు సభ్యుడైన అబుల్ ఫాజల్ హిస్సానీగారును ఉపన్యసించారు.

ప్రధానమంత్రియగు మొసాదిక్ కొన్ని కొత్త సూత్రాలను ప్రభుత్వ విధానం లో చేయదలచుకున్నాడు ఆయన సంకల్పించిన యీ సంస్కరణ ప్రణాళికనుగూర్చి చర్చించుటకు ఒక రహస్య సమావేశం జరిగింది.

సర్వాధికార ప్రదానచట్టం ప్రకారంగా ప్రధాని మొసాదిక్ తాను చేయదలచుకున్న ప్రభుత్వ సంస్కరణములను పార్లమెంటు అనుమతి లేకుండానే యథేచ్ఛగా ఆరుమాసాల వరకు అమలు జరుపవచ్చు.

బ్రిటన్ - అమెరికా సమాలోచనలు

వాషింగ్టన్, ఆగస్టు 11: పర్షియా రాజకీయ వ్యవహార విషయములో అమెరికా ప్రభుత్వమున్నూ బ్రిటిష్ ప్రభుత్వమున్నూ పరస్పరము సమాలోచనలు చేయుచున్నవని అమెరికా ప్రభుత్వపు విదేశాంగ వ్యవహారశాఖ ప్రతినిధియైన మైకేలు మాక్ డెర్మాట్‌గారు అన్నారు. వారం రోజులనుంచీ యీ విషయమై సమాలోచనలు జరుగుతున్నాయిగాని ఒక స్థిర నిర్ణయానికి రాలేదు. బ్రిటిష్ మంత్రివర్గం యీవిషయంలో యింకా సమాలోచన చేస్తోంది. అమెరికా ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వం మరికొంతసంప్రతింపులుజరిపిన పిమ్మట ఒక స్థిర నిశ్చయానికి ఉభయ ప్రభుత్వాలు రావేళ్ళు.

పరిషియాలో కమ్యూనిజం విజృంభించు చున్నమాట నిజమేనా అనే విషయమై ముఖ్యంగా తర్జనభర్జన జరుగుతోంది. కమ్యూనిజం విజృంభించకుండా అక్కడ అరికట్టడానికి, పరిషియాకు అమెరికా ప్రభుత్వము ద్రవ్య సహాయంచేస్తే మంచిదా అని ఆలోచిస్తున్నారు. లేదా పరిషియాలోని నూనెపై విరివిగా అమ్మకమును చూపించి పరిషియాకు ఆర్థిక సుభిక్షమును కలగచేయవచ్చునా అని యోచిస్తున్నారు.

పరిషియా ప్రభుత్వానికి కావలసిన బట్టుపలన్నింటిని భరించడానికి అమెరికా పూనుకొని ద్రవ్య సహాయం చేసినప్పటికీ వాషింగ్టన్‌లో గాని పరిషియాలోని కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించడానికి పరిషియా ప్రభుత్వం వినియోగించగలదనే గ్యారంటీ ఏమిన్నీ లేదు.

పరిషియాలోని కిరసనాయిలు గనులను నిర్వహించాలి. వ్యాపారం జరుగుతున్న ఆంగ్లో-ఇరానియన్ నూనెకంపెనీ వారితో పరిషియా ప్రభుత్వం తిరిగి సంప్రతింపులను సాగించుటకు సిద్ధంగా ఉంది. ఈ విషయమును పరిషియా ప్రభుత్వము బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేసింది. పరిషియా ప్రభుత్వము వ్రాసిన ఉత్తరానికి ప్రత్యుత్తరమును బ్రిటిష్ ప్రభుత్వం వ్రాస్తోంది. ఈ ప్రత్యుత్తరపు ముసాయిదాను తయారుచేసి బ్రిటిష్ ప్రభుత్వ విదేశాంగ కార్యాలయములో కొందరు ప్రముఖులు చర్చించారు. పరిషియాలో నినూనె గనులను సక్రమంగా లాభసాటిగా ఉంచేటట్లు వృద్ధిలోనికి తెచ్చినందుకు పరిహారి ప్రతిఫలమును పరిషియా ప్రభుత్వం చెల్లించవలెనని బ్రిటిష్ ప్రభుత్వ వాదిపై యున్నది.

అంథొనీ ఈడెన్ పునర్వివాహం

లండన్, ఆగస్టు 11: బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యదర్శి అంథొనీ ఈడెన్ త్వరలో బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ పోదరుని కుమార్తె క్లారిస్సా చర్చిలును వివాహమాడ తానని అధికార ప్రకటన వెలువడింది.

ఇప్పటివరకు 2040 మంది అరెస్టు

—(o)—

దక్షిణాఫ్రికాసత్యాగ్రహం

జోహనెస్‌బర్గు, ఆగస్టు 11: ట్రాన్సువాలులో తాత్కాలికంగా నావనాలను ధిక్కరించిన మొదటి ఆఫ్రికన్ల వాలంటీర్ జట్టును, 33 గురితో కూడిన దానిని, నేటిరాత్రి అరెస్టుచేశారు. వీరిలో 7 గురు స్త్రీలు వున్నారు. పర్మిట్లులేకుండా వీధి రూల్‌పోర్టు ప్రాంతంలోనికి ప్రవేశించారు. శాసన ధిక్కారం ప్రారంభమైన నాటినుండి యింతవరకు మ. ఆఫ్రికాలో 2040మంది శ్వేతేతరులు అరెస్టయినారు.

బ్రిటిష్ ఆయుధ ధారణ: కార్మికపక్ష వైఖరి

పార్టీలోతీవ్రఘర్షణజరిగేసూచన

లండన్, ఆగస్టు 11: దేశాంక వ్యవహారాల్లో లేబర్ పార్టీ అవలంబించే వైఖరిని వివరించే ప్రకటనను నేడు లేబర్ పార్టీ కార్యవర్గం ప్రచురించింది. బ్రిటన్ శక్తికిలోబడి పునరాయుధ ధారణను ఎంత యెక్కువగా చేయవీలైతే అంత యెక్కువ చేయాలని ఈ ప్రకటన తెలుపుతున్నది. "వివిధదేశాల సంఘర్షణను తగ్గించడానికి లేబర్ పార్టీ అన్ని విధాలా ప్రయత్నించాలి. వివిధ దేశాల మధ్య సామరస్యం వున్నప్పుడే బ్రిటను ఆర్థికంగా కోలుకోడం సాధ్యమవుతుంది. పునరాయుధ ధారణ బ్రిటన్‌కు భారమవుతుంది. దీనవల్ల ఇలహీనతవల్ల శాంతి యేర్పడజాలదు." అని ప్రకటన చెప్పుతున్నది.

బర్మింగ్‌హామ్ కౌంటీలో లేబర్ పార్టీ వార్షికసభ జరిగినప్పుడు ఈ ప్రకటన విషయమై చీలిన్ ముకాశు, ఆట్లీ ముకాశు మధ్య వాదోపవాదాలు జరిగే అవకాశం వున్నది. ఉభయులు పార్టీ నాయకత్వానికి ప్రయత్నిస్తారు. బెవాన్ ఓడించి పార్టీ నాయకత్వంలో స్థిరపడడానికి అట్లీ ప్రయత్నిస్తాడు. ఇప్పటిమాదిరిగా పునరాయుధ ధారణ జరిగితే బ్రిటిషు ప్రజల జీవిత ప్రమాణం తగ్గుతుందని, ప్రజలు కష్టాలపాలు అవుతారని మైనారిటీ వర్గమైన బివాన్ వర్గము తలుస్తున్నది.

పంజాబ్‌రావ్ దేశముఖ్, కర్నాటక్‌గార్లకు పదవులు

ఎం. వి. కృష్ణప్పగారికి ఆహార శాఖ సహాయమంత్రి హోదా

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ప్రధానమంత్రి నెహ్రూపై అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఈవేళ కాబినెట్ హోదాలేని ఇద్దరు కొత్త మంత్రులనూ, పదిమంది డెప్యూటీ మంత్రులనూ నియమించారు. కేంద్రమంత్రి మండలి సంఖ్యాబలం దీనితో ఇప్పుడు 22 నుంచి 33 కు పెరిగింది.

అతఃపూర్వం వాణిజ్య పారిశ్రామికశాఖ డెప్యూటీ మంత్రిగా పనిచేస్తున్న శ్రీ డి.పి. కర్మార్కర్ గారు, ఆదేశాఖకు కాబినెట్ హోదాలేని మంత్రిగా నియమించబడ్డారు. అంతే ఆయనహోదా ఇపుడు పూర్వంకన్నా కొంత పెరిగిందన్నమాట.

కొత్తగా మంత్రిగా నియమించబడిన డా॥ పి. ఎస్. దేశముఖ్ గారు ఆహార వ్యవసాయశాఖలో శ్రీ రఫీ అహ్మద్ కిద్వాయ్‌గారికింద పనిచేస్తారు. ఈ ఇరువురు మంత్రులు కాక, డెప్యూటీ మంత్రులుగా నియమించబడినవారు వీరు:- శ్రీ శేషదేవ్ మాలవ్యా; సర్దార్ గుర్బిత్ సింగ్ మాజిథియా: బలవంతరాయ్ జాతార్, అలీద్ అలీ; ఎమ్. సి. షా; శ్రీ కె. భాన్సేస్; శ్రీ ఓ. వి. అలగేశన్; శ్రీమతి మరకతం చంద్రశేఖరన్; శ్రీఅనిల్ కుమార్ చాందా; శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప.

వీరిలో ఇద్దరు - శ్రీ శేషదత్త మాలవ్యా, శ్రీ ఎమ్.వి. కృష్ణప్పగారలు ఇదివరదాకా గౌరవ పార్లమెంటరీ కార్యదర్శులుగా పనిచేశారు.

ప్రస్తుతం కేంద్ర మంత్రివర్గంలో వున్న 88 గురు సభ్యులు కోలాలవారీగా విడదీసిచూస్తే, కాబినెట్ హోదాగల మంత్రులసంఖ్య 15, కాబినెట్ హోదా కానటువంటిమంత్రులసంఖ్య 6, డెప్యూటీ మంత్రులసంఖ్య 12 అని తేలుతున్నది.

పైనచెప్పిన ఇద్దరుమంత్రులూ, 10 మంది డిప్యూటీ మంత్రులూ కాక ప్రధానమంత్రి పండిత్ నెహ్రూ మరి నలుగురు కొత్తపార్లమెంటరీ కార్యదర్శులను కూడా నియమించినట్లు ఈవేళ ప్రకటించబడింది. వారు ఎవరంటే, శ్రీమతి లక్ష్మీ, యన్. మీనన్ పానవాజ్ ఖాన్, జోగేంద్రనాథ్, హుబారిక్, శ్రీ బి, ఆర్. భాగన్.

ప్రధానమంత్రికి పార్లమెంటరీ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న శ్రీ నరేశ్ చంద్రగారితో కలుపుకొని పార్లమెంటరీ కార్యదర్శుల సంఖ్య ఇప్పుడు మొత్తం అయిదు అయింది.

కొత్త మంత్రులూ, డిప్యూటీ మంత్రులూ పార్లమెంటరీ కార్యదర్శులూ ఈవేళ అవరాహ్నం పదవీ ప్రమాణస్వీకారం చేస్తారు.

కొత్త మంత్రులూ, డిప్యూటీ మంత్రులూ నిర్వహించబోయే శాఖలివి: శ్రీ దత్తాత్రేయపరశురామ కర్మార్కర్-వాణిజ్య పారిశ్రామికశాఖ.

డా॥ పంజాబ్‌రావ్ దేశముఖ్-ఆహార వ్యవసాయశాఖ;

శ్రీ శేషదత్త మాలవ్యా-ప్రకృతి సంపద, వైజ్ఞానిక పరిశోధనశాఖ.

సర్దార్ గుర్బిత్ సింగ్ మాజిథియా-రక్షణశాఖ.

శ్రీ బల్వంత్ రాజ్ దాతార్-హోంశాఖ.

శ్రీ అబిద్ అలీ-కార్మికశాఖ.

శ్రీ మణిలాల్ చతుర్భాయ్ షా-ఆర్థికశాఖ.

శ్రీ జగన్నాథరావ్ కృష్ణారావ్ భాన్సేస్-పునరుద్ధరణశాఖ

శ్రీ బి. వి. అలగేశన్—రైల్వే రవాణాశాఖ.

శ్రీమతి మరకతం చంద్రశేఖరన్-ఆరోగ్యశాఖ.

శ్రీ అనిల్‌కుమార్ చాందా—విదేశాంగ శాఖ.

శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప — ఆహార వ్యవసాయ శాఖ.

ఇక పార్లమెంటరీ కార్యదర్శులలో శ్రీమతి లక్ష్మీ, ఎన్. మీనన్ విదేశాంగశాఖ మంత్రిక్రింద, శ్రీపానవాజ్ ఖాన్ రైల్వే రవాణాశాఖ మంత్రిక్రింద, శ్రీ జోగేంద్రనాథ్ హజారికా ప్రధాన మంత్రిక్రింద, శ్రీ బి. ఆర్. భగత్ ఆర్థిక శాఖామంత్రిక్రింద పని చేస్తారు.

పంచవర్ష ప్రణాళిక ఆచరణలో ప్రజా సహకార ప్రాధాన్యం

జాతీయ సలహా సంఘ సమావేశంలో నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 12: ప్రభుత్వ కార్యకలాపాలు ముఖ్యమైనవే అయినప్పటికీ ప్రజలకృషి మరింత ముఖ్యమైనది. ప్రజల తోడ్పాటులేనిది ప్రభుత్వ కార్యకలాపాలు మంచి ఫలితాలను యివ్వజాలవు. ప్రభుత్వంవారు అక్కడా యిక్కడ మంచిపనులు చేయవచ్చు కాని ప్రభుత్వకృషికి సమరసభావం వున్నప్పుడే శాశ్వతమైన ప్రయోజనం కలుగుతుంది' అని ప్రధాని పండిత నెహ్రూ ప్రజల సహకారం తీసుకునే విషయమై సలహా యివ్వడానికి ప్లానింగ్ కమిషను యేర్పడిన జాతీయసలహాసంఘం ప్రథమ సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నారు. జాతీయాభివృద్ధి చేకూర్చడంలో ప్రజల సహకారాన్ని ఆకర్షించే విషయమై సలహా యివ్వడానికి ఈ సంఘాన్ని ప్లానింగు కమిషనువారు యేర్పరిచారు. వివిధ రాజకీయపక్ష నాయకులూ ఈ సంఘంలో సభ్యులుగా వున్నారు.

చేటిపభకు ఈ క్రిందివారు హాజరయ్యారు. ఆచార్య కృపలానీ, డా॥ ఎస్. పి. ముఖర్జీ, సతీశ్ చంద్రదాస్ గుప్తా, అశోక మెహతా, ప్రొ॥ రంగా, హార్దికర్, డా॥ జె. జె. జాజా, శ్రీ హరి కృష్ణ మెహతాబ్, జ్ఞానిగురుముఖ్ సింగ్ ముసాఫిర్, జాతేదార్ ఉద్దామసింగ్ జాగోర్, జి. డి. బిర్లా, శ్రీరామ్, పి. ఏ. డైరెహబాలా, మత్తయిసతి, కేంద్ర ప్రభుత్వ మంత్రులు, ప్లానింగ్ కమిషను సభ్యులు శ్రీ వి. టి. కృష్ణమాచారి, ఆర్. కె. పాటిల్, శ్రీమతి దుర్గాబాయమ్మ గారలూ.

వివిధ రాజకీయ పక్షాల నాయకులు జాతీయ పునర్నిర్మాణ కార్యకలాపాలలో తోడ్పడ అంగీకరించి పండుకు ప్రధాని సంతోషం వెల్లడించారు.

ఇండియా సరిహద్దున బ్రిటిష్ దాడులు

గూర్ఖా సైనికుల సమీకరణ ఆపాలని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 11: బ్రిటిషు సైన్యంలోకి గూర్ఖాలను చేర్చుకోనే నిమిత్తం, ఇండియా నేపాలుల సరిహద్దులలో బ్రిటిషువారు ఏర్పాటు చేసుకొని వున్న శాఖాలను తక్షణమే ఎత్తివేయించారనీ, ఈ విషయమై ఇండియా నేపాలు బ్రిటిష్ ప్రభుత్వాలకు లోగడ జరిగి వున్న ఒడంబడికను కూడా వెంటనే రద్దు చేయించ వలసిందని, ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తూ పార్లమెంటులోని ప్రతిపక్షపక్ష నాయకులు అయిదుగురు ఈవేళ సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు.

ఉత్తర కొరియా పై సమితి విమానదాడి

బ్రహ్మాండమైన మంటలు

టోకియో, ఆగస్టు 11: కొరియా యుద్ధరంగంలో తూర్పు కోస్తాలోని వోన్సాను రేవుకు 80 మైళ్ళ దూరములో ఉన్నటువంటి 'హాంసాన్' వద్ద ఉత్తరకొరియా, ప్రభుత్వము తాలూకు రసాయనద్రవ్యముల యంత్రాగారమొకటి పెద్దదికలదు. సమితివిమానాలు 150 దాడివేడలి ఆ యంత్రాగారం మీద చిచ్చుబాంబులవర్షం కురిపించాయి. ఈ విమానదాడి జరిగినతోడనే బ్రహ్మాండమైన మంటలు పైకిలేచి ఆకాశమంతా పాగతో కప్పివేయబడెను.

కమ్యూనిస్టుల వశమందుండిన "సైరీయా కొండ"వద్ద పోరాటం జరుగుతూనే ఉంది. ఈ కొండ కొంతసేపు కమ్యూనిస్టుల వశమందును, మరికొంతసేపు సమితి సేనల వశమందునుఉండి రెండురోజులలో 8 సార్లు చేతులు మారింది.

ఆగస్టు 1 తేదీమొదలు, ఆగస్టు 7 తేదీవరకు కమ్యూనిస్టు సేనల తాలూకు సైనికులు 1245 మంది మరణించారు. 207 మంది యుద్ధఖైదీలుగా పట్టుబడిరి. అని సమితి సేనలఅధికారి తెలియజేశాడు.

సమితి సేనలతాలూకు 3 విమానాలు పడగొట్టబడెననియు, 3 పడగొట్టబడెననియు ఉత్తరకొరియా ప్రభుత్వం ప్రకటించింది.

కాశ్మీర్‌తో భారతదేశ సంబంధాలపై ఒప్పందం

రాజ్యాంగ పరిషత్తులో అబ్దుల్లా వివరణ

శ్రీనగర్, ఆగస్టు 11: "మన ప్రజాస్వామ్య ఆశయాల సాఫల్యమునకు, మన లక్ష్యాల సిద్ధికి భారత ప్రభుత్వము, భారత ప్రజలూ సంపూర్ణంగా తోడ్పడతారనే నిశ్చయభావం యిదివరకు కంటేగూడాయెక్కువగా మాకు యేర్పడింది. ఈ సుహృద్భావము, అనుకూలభావము మనదేశంలో స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని దృఢపరచడానికి కారణభూత మవుతవి' అని జమ్మూ, కాశ్మీరు ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా ఇటీవల ఢిల్లీలో ఉభయ ప్రభుత్వాలూ చేసుకొన్న ఒప్పందాన్ని కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తులో స్థూలంగా సమీక్షిస్తూ ప్రకటించారు.

ఈ ఒప్పందాలను గూర్చి చర్చించి, అభిప్రాయం వెల్లడించడానికి సభ్యులకు అవకాశం వుంటుందని చెప్పుతూ షేక్ అబ్దుల్లాగారు ఇలాఅన్నారు. "స్వాతంత్ర్య పోరాటంలో భారత దేశ ప్రజలకూ, కాశ్మీరు ప్రజలకూ గూడా మార్గదర్శకంగా వుండిన ప్రజాస్వామ్య లౌకిక ఆశయాల సామ్యమే భారత దేశంతో మన సఖ్య సంబంధాలకు పరమమైన గారంటీగావుంటుంది. రాజ్యాంగ సంబంధములైన రక్షణలు అంత ముఖ్యమైనవికావు. భారత దేశంలో కాశ్మీరు చేరిక యిప్పటి మాదిరిగానే వుండాలా? ఈ చేరిక యొక్క వ్యాప్తిని విస్తరించాలా అనే విషయాన్ని పరిషత్తు నిర్ణయించాల్సి వున్నది. సంస్థాన రాజ్యాంగమును నిర్మించేటప్పుడు ఈ ఒప్పందాలను గూర్చిచర్చించి, వాటిపై అభిప్రాయం వెల్లడించే అవకాశం గౌరవనీయ సభ్యులకు వుంటుంది. ఈ ఒప్పందాలు చేసుకోడంలో కాశ్మీరు ప్రత్యేక సమస్యలు పరిగణింప బడినాయి. యూనియను రాజ్యాంగ విధానమునుసరించి 'కాశ్మీరు-భారత సంబంధాలు సంస్థానముయొక్క 'ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఎక్సెషన్' క్రింద యేర్పడి వున్న సంబంధాలకు దాదాపు సమంగావున్నవి. కాశ్మీరు రాజ్యాంగ పరిషత్ స్థాపనకు భారత రాజ్యాంగ విధానంలో యేర్పాటువున్నది. భారత దేశంలో కాశ్మీర్ చేరిక వ్యాప్తిని నిర్ణయించే అధికారం భారతరాజ్యాంగవిధానము మనుసరించి కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తుకు వున్నది. ఈ నిర్ణయాలను భారత రాజ్యాంగ విధానంలో శాశ్వతంగా పొందుపరుస్తారు. భారతదేశంతో మన సంబంధాలను నిరంకుశంగా మార్చేసూచన యేదైనా సరే రాజ్యాంగ విధానముయొక్క అభిప్రాయమునకు భంగం కలిగించడం మాత్రమే గాక ఇండియా కాశ్మీర్ సామరస్యానికి గూడా భంగం కలిగిస్తుంది. కాశ్మీర్-భారతదేశ సంబంధాలకు ప్రాతిపదికగా వుండాల్సిన సూత్రం ఉభయ ప్రభుత్వాల అంగీకారంతో తయారు చేయబడింది. భారత రాజ్యాంగ నిర్మాణ సమయమున అది యెంతగా చెల్లుబడి అయి వుండెనో, యిప్పుడుగూడా అంతగా చెల్లుబడి అవుతున్నది. ఈ ప్రాతిపదికను మార్చడానికి చెప్పే కారణాలు నిస్సారమైనవిగా కనిపిస్తున్నవి. భారత ఫెడరేషనులో ఒక భాగంగా కాశ్మీరు తన బాధ్యతలను నిర్వర్తిస్తూ సాధ్యమైనంత యెక్కువ స్వయపరిపాలన పొందేటట్లు చేయడానికి ఈ ఒప్పందం చేసుకున్నాము. ఈ ఒప్పందం క్రమమైనదా కాదా' అనే విషయమై నిర్ణయం చేయడంలో కేవలము బడి పిల్లల వైఖరిని అవలంబించ గూడదు. నాలుగైదు సంవత్సరాలనుండి కాశ్మీరు యెదుర్కొంటున్న అసాధారణ పరిస్థితులను పరిగణించి నిర్ణయం చేయాలి."

తరువాత షేక్ అబ్దుల్లాగారు ఒప్పందంలోని ఒక్కొక్క అంశమునుగూర్చి వివరించారు.

మద్రాసు రాష్ట్రంలో భూమి సంస్కరణలు

రాష్ట్రీయ ప్రభుత్వ పరిశీలన

మద్రాసు, ఆగస్టు 11: రాష్ట్రంలో భూమి సంస్కరణలను ప్రవేశపెట్టే విషయం మద్రాసు ప్రభుత్వ విచారణలో వున్నదని అధికార రీత్యా తెలుస్తున్నది. రాష్ట్రీయ ప్రభుత్వం తాలూకు భూమిసిస్తు సంస్కరణశాఖవారు ఇందు విషయమై అనేక సూచనలు చేశారు. ఈ సూచనలు ప్రభుత్వం వారి పరిశీలనలో వున్నవి. భూమి సంస్కరణలను ప్రవేశపెట్టడంలో కమిటీ వారి సలహాలను విచారణలోనికి తీసుకుంటారు.

యువరాజు హుస్సేన్‌కు జోర్డాన్ రాజ్యం

మైనార్టి వెళ్లేవరకూ రీజెన్సీకౌన్సిల్ ఏర్పాటు

అమ్మాన్, ఆగస్టు 11: జోర్డాన్ రాజు తలాల్ మతిచెడిందనీ దేశాన్ని పాలించడానికి యోగ్యుడు కాడనీ ధృవపరచబడిన అనంతరం జోర్డాన్ పార్లమెంటు యువరాజు హుస్సేన్‌ను జోర్డాన్ రాజుగా ప్రకటించింది.

హుస్సేన్ యువరాజుకు వచ్చే సంవత్సరం మే నెలకుగాని మైనారిటీ వెళ్లదు. అంతవరకూ సెనెట్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం హాషీమ్ అధ్యక్షుడుగా ముగ్గురు సభ్యులు గల ఒకరీజన్సీ కౌన్సిల్ హుస్సేన్ తరఫున రాజ్యపాలనను సాగిస్తుంది.

హుస్సేన్ యువరాజు ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో వున్నాడు. క్రిందటి సంవత్సరం హుసేన్ తాత అబ్దుల్లారాజు జెరూసలెంలో హత్యగావింపబడినప్పుడు హుస్సేన్ యువరాజు అబ్దుల్లా రాజు ప్రక్కనే వున్నాడు.

అబ్దుల్లా రాజు వున్నంతకాలం తలాల్ తను చాలా అప్రధానుడ్డని, అసమర్థుడ్డనీ భావించుకొని అమితంగా బాధపడుతూ వుండేవాడు. ఆఖరికి మనస్సు వికలమై పిచ్చెత్తింది కూడా.

క్రిందటి నెలలోనే తలాల్ రాజు యూరప్‌లో చికిత్సపొంది స్వదేశానికి తిరిగి వచ్చారు. రాగానే తన ప్రజలను చూడాలని గుర్రం ఎక్కి వీధుల్లో స్వారీ చేశారు. అప్పుడే ఆయన తన ప్రధానమంత్రి ఇంటికి వెళ్లగా జోర్డాన్ ప్రధాని నిర్బంధించి తలాల్‌ను కారు ఎక్కించి రాజధానికి పంపివేశారు.

యూరప్‌లో వుంటూ వుండగా తలాల్ తన భార్యనూ, కొడుకునూ చూడ్డానికి వెళ్లగా, పిచ్చి కుదిరితేగాని భర్తను చూడనని జోర్డాన్ రాణి తలాలను చూడ నిరాకరించింది.

ఈ 15 నుంచీ గుంటూరుకు ఉప్పలపాటికాలువ నీరు సరఫరా

పబ్లిక్‌వర్క్సు మంత్రి రంగారెడ్డిగారి ప్రకటన

జాగర్లమూడిస్కీము పూర్తిఅవడానికి కొంతకాలం పడుతుందట

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 11: గుంటూరు పట్టణానికి మంచినీరు సప్లయి చేసే విషయమై అధికారులతో సంప్రతించినమీద ట మద్రాసు పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు శ్రీ యస్. రంగారెడ్డిగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి ఉప్పలపాటి కాలువనుండి నీటిని 'పంపు' చేసి బారీలకు లాగుడు పీపాలకు నింపి ప్రజలకు సప్లయి చేయబడగలవని, యీ బారీలు తెనాలి రైల్వే లైను, ట్రంకురోడ్డు కలియుచోట నింపబడునని అన్నారు.

తరువాత రెండవపట్టణంలో, 1952 డిశెంబరునాటికి తేర్చి, బ్లారీలను కలుపబడిన నీరు గుంటూరులోని 'హైలెవెలు' రిజర్వాయరులోనికి పంపు చేసి ప్రజలకు సప్లయి చేయబడునని అన్నారు.

మూడవదశలో అనగా జాగర్లమూడిస్కీము పూర్తిఅగుటకు మరికొంతకాలము పట్టగలదని, అక్కడ పిల్లర్ షెడ్‌లు పంపింగ్ యంత్రాలు ఏర్పాటు చేయవలసి యున్నదని అన్నారు.

సారవాక్‌లో కమ్యూనిస్టుదౌర్జన్యాలు

కూచింగ్ (సారవాక్), ఆగస్టు 11: ఇంతవరకూ ఎంతో ప్రశాంతంగా వుంటున్న సారవాక్‌లో అరాచకం తలెత్తింది కమ్యూనిస్టులు ఆయుధాలు ధరించి దౌర్జన్య చర్యలను ప్రారంభించారు.

క్రిందటివారం సారవాక్‌లో అసాధారణ పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటింపబడింది. "సారవాక్ - ఇండోనీషియా విమోచకదళం" అని పేరు పెట్టుకొని కొందరు అరాచకచర్యలు సాగిస్తున్నారని అధికారరీత్యా నేడు ప్రకటింపబడింది.

కొత్తగా అమలు జరుపబడిన ఎమర్జన్సీ నిబంధనలను అనుసరించి అప్పుడే ఏడుగురు అరెస్టు చేయబడినారు. ఈ అరెస్టు చేయబడినవారిలో అయిదుగురివద్ద కమ్యూనిస్టు కరపత్రాలు గ్రంథాలు ఎక్కువగా దొరికినట్లు ప్రభుత్వోద్యోగి ఒకరు ప్రకటించారు

ఈ అల్లరులన్నింటికీ కారణం సారవాక్‌లోని అల్లరులన్నింటికీ అక్కడి సైనివారే కారణం అని మూల్కలం మార్జినాల్డు ప్రకటించారు ఈ అల్లరులకు బయటవారి ప్రోత్సాహం, ప్రోద్బలం ఎక్కువగా వుంటున్నట్లు మార్జినాల్డు ప్రకటించారు. సారవాక్‌లో బ్రిటిష్ సైనికదళాలేవీ లేవనీ, కొత్తగా ఇప్పుడు సైన్యాన్ని పంపాలనే ఆలోచన కూడా, ఏమీ లేదనీ పోలీసుదళంతోనే ఈ అల్లరులను అణచ వీలవుతుందని తాను భావిస్తున్నామనీ, అవసరమైతే మలయానుండి సైన్యాన్ని పంపగలమని మార్జినాల్డు ప్రకటించారు.

స్టేట్ ఇన్‌సూరెన్సు స్కీము

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సుస్కీము మద్రాస్‌లో వచ్చే జూలై 1 నుంచీ అమలులోకి వస్తుందని కార్మికమంత్రివి.వి.గిరిగారు నేడు పార్లమెంటులో తెలిపారు.

ప్రస్తుతం ఈస్కీము ఢిల్లీ కాన్పూరులలో అమలులోవుంది. వచ్చే జనవరి 1-నుంచీ బెంగుళూరు, బొంబాయిలలోనూ, జూలై 1-నుంచీ కలకత్తా, నాగపూరు, జబ్బల్పూరులలోనూ, ఆగస్టు 1-నుంచీ పంజాబులోనూ అమలుజరుపు తలుస్తున్నారు అని మంత్రిగారు తెలిపారు. 52-53 సంవత్సరాంతానికి ఈ స్కీము నిర్వహించే కార్పొరేషనుకు 34.99 లక్షలు నిలవ తేలతాయనికూడా మంత్రిగారన్నారు.

హక్కుల కమిటీ నివేదికకు వ్యవధి పొడిగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు సభ్యుడు శ్రీ సుందరయ్యగారు చేసినట్లు చెప్పుతున్న ఒక ప్రకటన సందర్భమున సభా హక్కుల సమస్య ఉత్పన్నమైంది. ఈ సమస్యపై విచారణ జరుపుతున్న 'ప్రివిలేజస్ కమిటీ' నివేదిక సమర్పించడానికి ప్రజాసభవారు నేడు గడువు పొడిగించారు.

హోంశాఖామంత్రి పక్షమున శ్రీటి టి కృష్ణమాచారిగారు చేసిన ప్రతిపాదనపై సభవారు ఈ గడువును వచ్చే పార్లమెంటు సమావేశంలో రెండోవారం వరకు పొడిగించారు.

ప్రత్యేక ఫెడరేషన్‌గా ఇథియోపియా ఇరిట్రియాల కలయిక

అడిస్ అబాబా, ఆగస్టు 12: ఇరిట్రియాను, ఇథియోపియాలో కలిపివేసే కొత్తరాజ్యాంగంపై ఇథియోపియా చక్రవర్తి హైలీ సెలాసీ బుధవారం నేడు సంతకం చేశారు. ఈ రెండింటి కలయికతో మూడు ఆఫ్రికా ఫెడరేషన్ ఏర్పడింది.

ఈ ఫెడరేషను ఏర్పాటును ఐక్యరాజ్యసమితి 1950 డిసెంబరు 2-న ఆమోదించింది. ఎరిట్రియా ప్రజాపరిషత్తు మొన్న జూలై 9-న కొత్తరాజ్యాంగాన్ని ఆమోదించింది.

ఇరిట్రియా ఈ ఫెడరేషనులో రాష్ట్రీయ స్వాతంత్ర్యం అనుభవిస్తుంది విదేశాంగ వ్యవహారాలు, నాణెములు, వ్యాపారం ఫెడరల్ ప్రభుత్వం నిర్వహిస్తుంది.

ఇరిట్రియా ఇటలీకున్న వలసలలో పురాతనమైనది. 1941 లో ముసోలినీ ఓడిపోయినప్పటినుండీ ఇరిట్రియా బ్రిటిషువారి యాజమాన్యమునుండి.

బి. ఐ. ఎస్. ఎన్. కంపెనీ, లిమిటెడ్.



ఎస్. ఎస్. "రజూలా"
మద్రాసు - జాగవట్టణం - పినాంగ్ - సింగపూర్
పై స్టీమరు దిగువ తేదీలలో లేక ప్రాంతములో బయలుదేరును.

మద్రాసునుండి:	జాగవట్టనుండి:
30 ఆగస్టు 1952	31 ఆగస్టు 1952
24 సెప్టెంబరు 1952	25 సెప్టెంబరు 1952

వెళ్లబలేని టిక్కెట్లు, భోజనంతో గాని భ

పంచాంగం

పరిధావి సంవత్సర శ్రావణ బ॥ అష్టమి 1952 సం॥ ఆగస్టు 18 బుధవారం
బు॥ అష్టమి ఉ 7-1 కృ రా 8-8 వర్జ్యం ఉ 7-38 ల 9-18 కు.
బా॥ నవమి ఆగస్టు 14 గురువారం
సు॥ నవమి ఉ 7-44 కృ రా 9-51 వర్జ్యం ప 1-17 ల 3-0 కు. రాత్రి 8-58 నుండి 5-48 లకు.

ఆంధ్రపత్రిక

ఓదలేయని యొనరించిన పరవళ
యుప్రియము తన మనంబున కగు జా
ప్రాదులకు నవిపేయనునికి వరయజనము
పరమధర్మవధర్మము లెన్న.(మహాభారతము)

పరిధావి సం॥ శ్రావణ బ॥ అష్టమి
బుధవారం

నేపాల్ వ్యవహారాలు

కొయిరాలా సోదరులకు రాజీ కుదర్చడానికి జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమైనందున యం. పి. కొయిరాలా మంత్రివర్గం రాజీనామా నిచ్చింది నేపాల్ కాంగ్రెసు అధ్యక్షుడు బి. పి. కొయిరాలాగారు కాంగ్రెసే తిరిగి మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయాలని సూచించారు. త్రిభువన వీరవిక్రమసింగ్ వెంటనే ఒక నిర్ణయానికి రాలేక, కొత్తమంత్రివర్గం ఏర్పడేవరకూ ప్రభుత్వాన్ని నిర్వహించవలసిందని ప్రస్తుత ప్రధానమంత్రిని కోరారు.

నేపాల్ రాజకీయ పక్షాలు మంత్రివర్గం విషయంలో ఏకాభిప్రాయాని కిరాజాలకున్న వి. కొందరు అఖిలపక్ష మంత్రివర్గ నిర్మాణమే తరణోపాయమని సూచిస్తున్నారు. మరికొందరు కాంగ్రెసు పార్టీనే మంత్రివర్గం ఏర్పాటుచేయవలసిందని మహారాజు కోరాలని సూచిస్తున్నారు. రాణాల అధికారానికి స్వస్తిచెప్పిన తరువాత నేపాలులో మంత్రివర్గ నిర్మాణవ్యవహారాలను పరిశీలించితే ఏకపక్ష మంత్రివర్గమైనా, అఖిలపక్ష మంత్రివర్గమైనా స్థిరంగావుండే అవకాశాలు లేవని స్పష్టమౌతుంది.

నేపాల్ జాతీయ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రతినిధులు ఏర్పాటుచేసే మంత్రివర్గంతో తృప్తి పొందలేదు నేపాల్ మంత్రివర్గంపై సర్వాధికారం గల 'మహామంత్రి మండలి' వలె వ్యవహరించడానికి నేపాల్ కాంగ్రెస్ కార్యవర్గం ప్రయత్నించింది. ప్రస్తుతం కాంగ్రెస్ అధ్యక్షుడుగా వుంటున్న బి. పి. కొయిరాలా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసినప్పుడు కాంగ్రెస్ కార్యవర్గం ప్రభుత్వంతో సహకరించవచ్చును.

అయితే ప్రస్తుత కాంగ్రెస్ కార్యవర్గం కాంగ్రెస్ సర్వసభ్య సంఘం విశ్వాసాన్ని కల్గివున్నదా లేదా అన్న విషయంకూడా పరిష్కారం కావాలని రాజీనామానిచ్చిన ప్రధాన మంత్రి యం. పి కొయిరాలా వాదిస్తున్నారు. ఈ మాసాంతాన జరుగనున్న నేపాల్ కాంగ్రెస్ పరిషత్తు సమావేశంలో యం. పి కొయిరాలా మంత్రి వర్గంపట్ల కాంగ్రెస్ కార్యవర్గం అనుసరించిన వైఖరి చర్చకు వస్తుంది. అంతవరకూ అయినా ప్రస్తుత మంత్రివర్గం రాజీనామా నివ్వకుండా ప్రభుత్వాన్ని నిర్వహిస్తూ వుండవలసింది.

కాంగ్రెస్ నాయకులలో తీవ్ర విభేదాలు ఏర్పడినవి కాంగ్రెస్ వాదులు ఇదివరలో కంటే ఇప్పుడు ఎక్కువ ఐకమత్యంతో వ్యవహరిస్తున్నారని బి పి కొయిరాలాగారు ఎంతచెప్పినా ఈ మాసాంతాన జరిగే కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం కొయిరాలా సోదరులలో ఎవర్ని అభిమానిస్తుందోస్పష్టమైతేగాని నేపాల్ కాంగ్రెస్‌వాదుల ఐక్యతస్వభావం వెల్లడికాదు.

నేపాల్ జాతీయకాంగ్రెసు నేపాల్ కాంగ్రెసులను ఏకం చేసి ఒకేజాతీయ సంస్థనుఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు జరుగలేదు. నేపాల్ కాంగ్రెసు అధ్యక్షుడు నేపాలు జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడుకూడా పండిట్ నెహ్రూ ప్రభృతులతో సంప్రతింపులు జరిపే నిమిత్తం న్యూఢిల్లీవచ్చినారు. పండిట్ నెహ్రూ ఇతరనాయకులను కూడా రావించి నేపాల్ రాజకీయ వ్యవహారాలను సర్దుబాటుచేయడం అవసరంగా కన్పిస్తున్నది. నేపాల్ అంతరంగిక వ్యవహారాల్లో భారతప్రభుత్వం జోక్యం కల్గించుకుంటున్నదని ఎందరెన్ని విమర్శలు చేసినా నేపాల్ సంఘటనలను ఉపేక్షించడం భారతదేశానికి గాని, నేపాల్‌కుగాని క్షేమం కాదు.

హైద్రాబాదు ముఖ్యమంత్రికి గుల్బర్గా పౌరస్వాతంత్ర్యం

హైదరాబాదు, ఆగస్టు 11: నేటి దివం పురమందిరంలో జరిగిన బ్రహ్మాండమైన ఉత్సవసభలో కలెక్టర్ ఇక్బాల్ చంద్ గారు ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారికి గుల్బర్గా నగరపౌరసత్వం వెలిని సమర్పించారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ రామకృష్ణరావు గారిట్లన్నారు:

"ప్రజాప్రభుత్వానికి ప్రజలనుంచి సంక్రమించిన బలమే బలం. ప్రభుత్వ బలగంలో తాముకూడా ఎక్కడికైనా వారమేనని ప్రజలు గ్రహిస్తేనే తప్ప ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధిని సాధించలేదు.

సంస్థానంలోని ఏనగరం యొక్కగాని తాళంచెవి ఏదో ఒక వ్యక్తిపరంగా సమర్పించడం ఇదే ప్రథమం. ఊళ్లోని యావన్మంది ప్రజల మధ్య పరస్పర పరిజ్ఞానాన్ని చాటుటలో ఈ గుల్బర్గా నగరం ప్రత్యేక నిదర్శనమై వెలుగొందుతున్నది."

భారత సంఘ సేవాసభ శాఖాసంస్థానిక శాఖవారు ఏర్పాటు చేసిన శిశు ప్రదర్శనానికి ముఖ్యమంత్రి అధ్యక్షతవహించారు. ఈ ప్రదర్శనంలో దాదాపు 200 మంది శిశువులు పాల్గొన్నారు. బహుమతులు గడించిన శిశువుల తల్లిదండ్రులకు 16 బహుమతులూ, 200 రూ.ల కిమ్మతుగల నగదు బహుమానాలూ పంచిపెట్ట బడినవి. స్థానిక శాఖ, అధ్యక్షురాలు శ్రీమతి మోహినీ ఇక్బాల్ చంద్ గారు ముఖ్యమంత్రిని స్వాగతోపచారాలతో తగు విధంగా సన్మానించారు.

సంఘ సేవా సభవారు సమకూర్చి పెట్టిన 16 వేల రూ.లు ఖర్చుచేసి కట్టించిన లంబాడీ వసతి గృహానికి (గుల్బర్గా) ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు లంబాడీలు తమ ప్రత్యేక దుస్తుల తీరులనూ, సంప్రదాయాచారాలనూ, విలక్షణ జీవిత పద్ధతులనూ రూపుమాపి పోవీకుండా అలాగే నిలుపుకొని కాపాడవలసిన ప్రభుత్వంవారు గట్టిగా ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సభకు మంత్రులు డి. జి. బిందూ అన్నారావుగార్లుకూడా హాజరైనారు.

బొంబాయి మాజీ మంత్రి ఎన్నిక రద్దు

బొంబాయి, ఆగస్టు 11: గత ఎన్నికలలో ఇండియా పార్లమెంటు దిగువ సభలోనైన ప్రజాప్రతినిధిసభకు బొంబాయి రాజధానిలో శాసనాజ్ఞలనియోజకవర్గమునుండి కాంగ్రెసు అభ్యర్థిగా నిలువబడిన జి. డి. వార్తక్ (బొంబాయిప్రభుత్వ మాజీమంత్రి) గెల్చినట్లుగా ప్రకటింపబడెను. ఆయనతో పోటీ చేసిన సోషలిస్టుపార్టీ సభ్యుడైన డా॥ గిద్వానీగారు ఓడిపోయినట్లుగా ప్రకటింపబడెను. కాంగ్రెసు అభ్యర్థియైన వార్తాకుగారికి 9 వోట్లు ఎక్కువ వచ్చినట్లుగా లెక్కింపబడెను. కాని, యీ ఎన్నిక నిర్ణయం అక్రమమని తగాదా చేస్తూ ఎన్నికల విచారణ మండలి యెదుట ఫిర్యాదు చేయబడెను. బొంబాయి ఎలెక్షను తగాదాల విచారణ మండలి యీ కేసు విచారణ చేసి, జి. డి. వార్తకుగారి ఎన్నిక నెల్లాచేరదనియు సోషలిస్టు అభ్యర్థియైన డా॥ చొయితిరాం గిద్వానీగారే ఎన్నికయందు విజయము పొందినదనియు తేదు తీర్పు చెప్పినది.

సోషలిస్టుప్రజాపార్టీ సమైక్యత

ప్రకాశంగారి వివరణ

మదరాసు, ఆగస్టు 11: శ్రీ టి. ప్రకాశం పంతులుగారు యీ దినం వెలువరించిన పత్రికా ప్రకటనలో మదరాసులోని కే. యం. పి. పార్టీ యూనైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ మదరాసు కార్పొరేషను ఎన్నికలను పోటీ చేయకూడదని గాబించిన తీర్మానమును తప్పక అనుసరించగలదని తెలుపుతున్నారు.

యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ సర్వసభ్య సమావేశంలో నగర కార్పొరేషను కౌన్సిలుకు జిల్లాలలో మునిసిపలు స్థానిక సంస్థల ఎన్నికలకు యు. డి. యఫ్. వారు అభ్యర్థులను నిలబెట్టకూడదని ఏకగ్రీవంగా తీర్మానింపబడింది.

ఆ తరువాత శ్రీ అశోక్ మెహతాగారు ఆగస్టు 8 వ తేదీ మదరాసు వచ్చి మొదటి రోజున నాతోను రెండవ రోజున నాతోను శ్రీ టి. విశ్వనాథం, శ్రీ యస్. వి. ఆదిత్యన్, శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం మొదలైన మిత్రులతోను చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగా సోషలిస్టు ప్రజాపార్టీలు సమైక్యతై నగర కార్పొరేషను ఎన్నికలు జిల్లాలలో మునిసిపల్ స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీచేయవచ్చని హాజరైనవారు అభిప్రాయపడ్డారు. నేను, శ్రీ యస్. వి. ఆదిత్యన్, శ్రీ విశ్వనాథన్ గారు పూనాలోనో తదితర సలంలోనో సెప్టెంబరు మొదటివారమున జరుగబోయే నాయకుల సభకు హాజరుకావాలని కూడా నిశ్చయించుకున్నాము. శ్రీ ఆదిత్యన్ గారు యీ చర్చలు జరిగినపుడు హాజరై యుండినారు.

సోషలిస్టు ప్రజాపార్టీల సమైక్యతకు గూర్చియు యితర విషయాలు గూర్చియు ఆలోచించటానికి కే. యం. పి. పార్టీ సభ్యులందరినీ ఆగస్టు 19 వ తేదీని నగరంలో సమావేశపరచవలసిందనే నే మా ఆఫీసునుకూడా కోరినాను. శ్రీ ఆదిత్యన్ గారు కొన్ని గ్రూపులకు చెందిన కొందరు మిత్రులసభను సమావేశపరచినట్లు కూడా చెప్పారు. భవిష్యత్ కార్యక్రమముగూర్చి కొందరు మిత్రుల అభిప్రాయం జడయుటకు వారు అవిధంగా సభను జరిపినారని నేను తలచాను. అయితే ఆయన ఎన్నికల పోటీ నిమిత్తం ఒక కమిటీని వెంటనే దరఖాస్తులు కోరడం మున్నగు పనులు జరుపుతారని నేను అనుకోలేదు. కార్పొరేషను ఎన్నికల ప్రశ్న విషయమై ఒక దావా హైకోర్టులో అపరిష్కృతముగా ఉన్నది. శ్రీ ఆదిత్యన్ గారు తొందరపడి యీ విషయంలో చర్యతీసుకోవడంవల్ల ప్రజలలో అపోహలు బయల్దేరటానికి అవకాశాలుగును. సోషలిస్టుప్రజాపార్టీల సమైక్యత అత్యంత ముఖ్యమైన విషయం. ఈ పార్టీల వారికి శ్రీ ఆదిత్యన్ గారు ఏర్పరచదలచిన "ఫ్రంట్" తావులేకుండా చేయడం వారిఅభిప్రాయమైయుండునని నేను అనుకోను. శ్రీ ఆదిత్యన్ గారు అప్రమత్తతతో తీసుకొన్న యీ చర్యవల్ల యు. డి. యఫ్. పార్టీకి చెందిన పార్టీలమధ్య తీవ్ర సంఘర్షణ ఏర్పడగలదు. దీనిని ఉద్దేశించే యు. డి. యఫ్. అభ్యర్థులను నిలుపకుండా కాంగ్రెస్ ప్రతిపాదనలకు గాను న్న వారందరూ ఏకముగా పనిచేయ వీలున్నట్లుకలిసి ఎన్నికలను పోటీచేయవలెనని అపుడు నేను సలహా ఇచ్చాను.

సోషలిస్టు ప్రజాపార్టీల సమైక్య నిర్ణయం

కాపనసభల పిలుపుల, ప్రజాపార్టీలు సోషలిస్టు పార్టీలు రెండూకలిసి పని చెయ్యడం వెంటనే అమలులోకి వస్తుందని శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు ఒక ప్రకటన చేశారు.

ఈ నిర్ణయమును యేవిధంగా ఆచరణ యోగ్యముగా చేయవిలౌతుందనే సంగతిని ఆలోచించుటకు శ్రీ విజయనగరం రాజాగారు, శ్రీ యస్.ఎస్.పి. ఆంధ్రోని పిళ్లగారు శ్రీ టంగుటూరి ప్రకాశంగారితో నిన్న చర్చలు జరిపారు.

కార్పొరేషను ఎన్నికలకోసం ఉభయపక్షాల జాబితాలు మొదట వేర్వేరుగా అతరువాత ఆ రెంటి నుంచి ఒక జాబితా రూపొందించ తాత్కాలికంగా నిర్ణయానికి వచ్చారు.

కాంగ్రెసు ప్రతిపక్షం బలం తగ్గిపోకుండా నిలిపేటందుకే యీ చర్య అవసరమయిందని శ్రీ విజయనగరం రాజాగారు అన్నారు.

డా॥ పట్టాభి రాజీనామా వల్ల స్టేట్సు కౌన్సిలులో ఏర్పడ్డ ఖాళీకి సోషలిస్టుపార్టీ ప్రజాపార్టీ ఒక అభ్యర్థిని నిలుపగలవట. త్రిముఖ పోటీకి అవకాశంలేకుండా తిక్కిన ప్రతిపక్షాలు, యీ విషయమై ఒక అంగీకారానికి రావచ్చని ఎంచబడుతోంది. ఇదేరీతిని కురుప్పాం రాజా మరణం వల్ల ఖాళీఅయిన స్థానానికి కూడా కాంగ్రెసు వ్యతిరేక పక్షాలన్నీ కలిసి ఒక అభ్యర్థిని నిలుపవచ్చునంటున్నారు.

కార్మిక వ్యవహార సంబంధాల చట్టాలు

వి. వి. గిరిగారి వివరణ

కలకత్తా, ఆగస్టు 11 నేడు కలకత్తాలో పత్రికా ప్రతినిధులతో సంభాషిస్తూ భారత ప్రభుత్వ కార్మికశాఖ మంత్రియైన వి. వి. గిరిగారు తీవ్ర విభేదాలు ఏర్పడినవి కాంగ్రెస్ వాదులు ఇదివరలో కంటే ఇప్పుడు ఎక్కువ ఐకమత్యంతో వ్యవహరిస్తున్నారని బి పి కొయిరాలాగారు ఎంతచెప్పినా ఈ మాసాంతాన జరిగే కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం కొయిరాలా సోదరులలో ఎవర్ని అభిమానిస్తుందోస్పష్టమైతేగాని నేపాల్ కాంగ్రెస్‌వాదుల ఐక్యతస్వభావం వెల్లడికాదు.

నేపాల్ జాతీయకాంగ్రెసు నేపాల్ కాంగ్రెసులను ఏకం చేసి ఒకేజాతీయ సంస్థనుఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు జరుగలేదు. నేపాల్ కాంగ్రెసు అధ్యక్షుడు నేపాలు జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడుకూడా పండిట్ నెహ్రూ ప్రభృతులతో సంప్రతింపులు జరిపే నిమిత్తం న్యూఢిల్లీవచ్చినారు. పండిట్ నెహ్రూ ఇతరనాయకులను కూడా రావించి నేపాల్ రాజకీయ వ్యవహారాలను సర్దుబాటుచేయడం అవసరంగా కన్పిస్తున్నది. నేపాల్ అంతరంగిక వ్యవహారాల్లో భారతప్రభుత్వం జోక్యం కల్గించుకుంటున్నదని ఎందరెన్ని విమర్శలు చేసినా నేపాల్ సంఘటనలను ఉపేక్షించడం భారతదేశానికి గాని, నేపాల్‌కుగాని క్షేమం కాదు.

డిటెన్షన్ చట్ట సవరణ బిల్లు

ఎగువసభలో క్లాజువారీ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టసవరణ బిల్లును గురించి స్టేట్స్ కౌన్సిలు ఈవేళ క్లాజువారీగా చర్చ ప్రారంభించి, సమావేశం ముగిసే లోపల 8 క్లాజులను ఆమోదించింది. రేపు సాయంత్రం 4 గంటల్లోగా తక్కిన క్లాజులన్నీ ఆమోదించ బడటమే కాకుండా తృతీయ ప్రతిపాదన కూడా పూర్తి కాగలదని అనుకుంటున్నారు.

ఈ బిల్లును ఆమోదించటం అయిన వెంటనే సభ్యులు విమానరిజర్వు అడ్డిలియరీ దళాల బిల్లును చర్చకు తీసుకొని, అవసరమైతే రేపురాత్రి ప్రొద్దుపోయేవరకూ కూర్చొని అయినా పరిష్కారానికి పాసుచెయ్యాలనీ, అట్లాచేస్తే సమావేశాన్ని ఫిబ్రవరి ఎల్లుండికి వాయిదా వేయకుండా రేపటితోనే కౌన్సిలు ముగించవచ్చుననీ, అధ్యక్షుడు రాధాకృష్ణన్ గారు సభ్యులకు సూచించారు.

హోం మంత్రి డా॥ కట్జూ ఈవేళ ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లును గూర్చిన చర్చ సందర్భంలో, హైద్రాబాదు కమ్యూనిస్టులు ఆంధ్రసాయుధ విధించిన షరతులకు ప్రభుత్వం అంగీకరించటం అనేది కల్లో పార్టీ అనీ, కమ్యూనిస్టులు చేసిన చేష్టలను గూర్చి ఆలోచించిన కొద్దీ తనకు ఆశ్చర్యం విభ్రమం కలుగుతున్నాయనీఅన్నారు.

ఆయుధాలను దాస్తున్న వారంతా హైద్రాబాదు ప్రభుత్వంవద్దకు వెళ్లి వాటిని మరుమాట లేకుండా అప్పగించి వేయాలనీ, ఆ అప్పగించే టప్పుడు తమను దయతో చూడవలసిందని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేసుకోవాలనీ శ్రీ కట్జూ కమ్యూనిస్టులకు సలహా ఇచ్చారు. అంతేగాని మరతులు గిరతులు పెట్టబద్దం. తమ నాయకులు తమను తప్పుదారిని పట్టించారనీ, తెలియక చేసిన నేరాన్ని క్షమించాలనీ, వారు ప్రభుత్వాన్ని అర్థించాలి. స్వబుద్ధిలేక కాక నాయకుల ప్రేరణవల్ల నేరాలు చేసిన అమాయకులను హైద్రాబాదు ప్రభుత్వం అనుగ్రహించవచ్చు. కాని ఈ అమాయకులను ఈవిధంగా బురదలో దింపిన నాయకులు వున్నారే వారినిమాత్రం కనికరించమని హైద్రాబాదు ప్రభుత్వం అంటే అందులో ఏమీ తప్పు లేదు.

ఈ బిల్లుకు ప్రతిపక్షంవారు ప్రతిపాదించిన సవరణలు అన్నీకూడా బిల్లు యొక్క అసలు ఉద్దేశ్యాన్ని భంగపరిచేవిగా వున్నాయనీ, కొన్నికొన్ని సందర్భాలలో కొన్ని రకాల వ్యక్తులను నిర్బంధించే అధికారం ప్రభుత్వానికి వుండాలన్నదే, ఈబిల్లును ప్రతిపాదించటంలో తమ ముఖ్యోద్దేశ్యమనీ అంటూ, ఈ అధికారం దుర్వినియోగం కాకుండా చూసేందుకు బిల్లులోనే అవసరమైన కట్టుదిట్టాలన్నీ చేయబడ్డాయనీ కట్జూగారువివరించారు. నిర్బంధంలో వున్న డిటెన్యూల స్థితిగతులు కనిపెట్టి వారికి ఫలానా ఫలానా సౌకర్యాలు కల్పించవలసిందంటూ రాష్ట్రప్రభుత్వాలను నిర్దేశించే అధికారం కేంద్రం స్వీకరించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. ఎల్. నరసింహన్ (మద్రాసు) గారు ఒక సవరణ తేగా, హోంమంత్రి డా॥ కట్జూ "ఆయా రాష్ట్రాలలో ప్రస్తుతం డిటెన్యూలు ఎవిధంగా చూడబడుతున్నది తాను స్వయంగా విచారించి తెలుసుకుని బంధనలలో తగిన మార్పులు చేయిస్తానని" హామీ ఇచ్చారు, దానిమీద నరసింహన్ గారు తమ సవరణను ఉపసంహరించుకున్నారు. ఈబిల్లును 1953 నవంబరు 30 వ తేదీవరకు మాత్రమే అమలులో వుంచాలంటూ డా॥ కుంజ్రూ గారు ప్రతిపాదించిన సవరణ, ఇంకా యితర సభ్యులు తెచ్చిన సవరణలు అన్నీకూడా ఇదేవిధంగా ఉపసంహరింపబడటమో వీగిపోవటమో జరిగింది.

ఇలా అన్నారు:

శీతకాలంలో ఇండియా పార్లమెంటు సమావేశమైనప్పుడు కార్మిక వ్యవహార సంబంధముల చట్టములు ప్రతిపాదింపబడును. ఈ చట్టముల విషయమై కార్మిక సంఘముల అభిప్రాయములను పారిశ్రామిక యజమానుల అభిప్రాయములను తెలిసికోవలసి యున్నది. ఇందుకొరకై సైనికులందరు అక్టోబరు 8, 9, 11 తేదీలయందు ఒక సభ జరుగుతుంది. ఈ సభా సమాలోచనల ఫలితంగా, తయారుచేయబడిన చిత్తు చట్టములపై అభిప్రాయాలకోసం వివిధ రాష్ట్రాల కార్మికశాఖా మంత్రులసభ జరిపి అటు పిమ్మట ఇండియా పార్లమెంటులో ప్రతిపాదించడమగును. రాష్ట్రప్రభుత్వాల కార్మిక మంత్రుల సభ కలకత్తాలో జరుగవచ్చు.

దేశంలోని వివిధ రేవు యూనియన్ సంస్థలన్నియు ఏకమైనట్లయితే ఎక్కువ బలిష్ఠంగా సమర్థంగా వ్యవహరింపగలవు. కమ్యూనిస్టులు నియంతృత్వాధికారపద్ధతులను అనుసరించి సంస్కరణలు జరగాలని కోరుతూ ఉంటారు. అదిన్నీగాక వారు పరాయి రాజ్యాల యెడల భక్తివిశ్వాసాలు కలిగి ప్రవర్తిస్తూ వుంటారు అందువల్ల, కమ్యూనిస్టులతో విభేదంగా నిండియున్న ఆ. భా. రేవు యూనియను కాంగ్రెసు మాత్రమే యావద్భారత కార్మికసమితియందు చేరజాలదు.

తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్త్రీల కళాశాల ప్రారంభోత్సవం

కళాశాల భవనములకు మంత్రి సుబ్రహ్మణ్యంగారిచే శంకుస్థాపన

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, ఆగస్టు 11: మదరాసు విద్యాశాఖామంత్రి డా॥ యం. వి. కృష్ణారావుగారు యీ సాయంకాలం యిక్కడ శ్రీ వెంకటేశ్వర, స్త్రీల కళాశాల ప్రారంభోత్సవం జరిపారు.

కళాశాల ప్రిన్సిపాలు శ్రీమతి రంగనాయకి అమ్మ మంత్రిగారికి స్వాగతమిచ్చి, కళాశాల నిమిత్తం తాత్కాలికంగా నిర్మింపబడిన భవనం వద్దకు తీసుకొనివెళ్లారు. ఈ వుత్సవానికి హాజరైనవారిలో ప్రముఖులు మద్రాసు ఆర్థికమంత్రి సి. సుబ్రహ్మణ్యం, కె. రాజంనాయుడు ఎం. ఎల్. ఏ., మదరాసు విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియారు పబ్లిక్ హెల్త్ డైరక్టరు ఎస్. గోవిందాచార్యులు యింకా అధికార, అనధికార ప్రముఖుల నేకులు.

లాంఛనప్రాయంగా కళాశాల ప్రారంభోత్సవం జరిగినపిమ్మట అతిథులకు తేనీ విందు జరిగింది. అనంతరం, వంకటేశ్వరకళాశాల (పురుషులది) హాస్టల్‌కు ప్రారంభోత్సవం జరిపారు. ఈ హాస్టలు భవనం 8 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మింపబడినది.

ప్రత్యేకంగా నిర్మింపబడి శోభాయమానంగా అలంకరింపబడిన పందిరి క్రింద, యీ వుత్సవసందర్భమున బహిరంగ సభ డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియారుగారి అధ్యక్షతన జరిగింది. దేవస్థానం ధర్మకర్తల బోర్డు అధ్యక్షుడు త్యాగరాజ మొదలియారు, తదితర దేవస్థానం ఉద్యోగులు సభికులకు స్వాగతమిస్తూ అంతర్జాతీయ విఖ్యాతినందిన డా॥ లక్ష్మణస్వామి మొదలియారుగారు యీనాటి సభకు అధ్యక్షతవహించడం చాలా అదృష్టమని దేవస్థానం అధ్వర్యాన ప్రారంభింపబడిన అనేకవిద్యా సంస్థల అనుదినా భివృద్ధితో లక్ష్మణస్వామిమొదలియారుగారికి సన్నిహిత సంబంధం ఉన్నదని అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్త్రీల కళాశాల భవనములకు శంకుస్థాపన జరుపుటకు, మద్రాసు ప్రభుత్వ ఆర్థిక మంత్రి సి. సుబ్రహ్మణ్యంగారు అంగీకరించడం కళాశాల ప్రారంభోత్సవమునకు విద్యామంత్రి ఎం. వి. కృష్ణరావు గారు జరపడం అదృష్టకరమైన విషయమని అన్నారు. దేవస్థానం ఆదాయంలో ఖర్చులుపోగా మిగిలిన సొమ్మును ఉన్నతవిద్యా వ్యాప్తికి ఖర్చుపెట్టడమే దేవస్థానం అభిలాష విధానము అని చెబుతూ, యింతవరకూ తిరుపతిలో ఒకటి పెద్దూరులో ఒకటి, మొత్తం 3 హైస్కూళ్లు, ప్రాచ్యవిజ్ఞాన పరిశోధనకు ఒక కళాశాలను వెంకటేశ్వర కళాశాలను నిర్వహిస్తున్నామని వెంకటేశ్వర కళాశాల, నిరుడు కొత్త భవనంలో ప్రవేశించినదని 6 లక్షల రూ.లు పెట్టి హాస్టలుగూడా కట్టించామని పురుషుల కళాశాలభవనము పూర్తికాగానే రాయలసీమ అవసరాలను తీర్చేందుకు స్త్రీల కళాశాలను ప్రారంభించుటకు వెంకటస్వామి నాయుడుగారు దేవస్థానం ధర్మకర్తల బోర్డు అధ్యక్షుడుగా ఉన్నప్పుడు నిర్ణయింపబడిందని తెలియజేశారు.

ఈ సంవత్సరం దీనిని సెకండ్ గ్రేడు కళాశాలగా ప్రారంభించి, ముందు ముందు ఫస్టుగ్రేడు కళాశాలగా చేయాలని మేనేజిమెంటు సంకల్పం. ఈ కళాశాలకోసం 8 లక్షల రూ.లు పెట్టి భవనం కట్టించబోతున్నారు. ఈసంవత్సరం, యీ కళాశాలలో చదువుకొనుటకు వచ్చిన విద్యార్థినుల సంఖ్య అంత ప్రోత్సహకరంగా లేకపోయినా ముముందు యీ కళాశాల ఉపయోగాన్ని ఎక్కువగా పాందగలరని ఆశిస్తున్నాము" అని త్యాగరాజ మొదలియారు చెప్పారు.

దేవస్థానం మిగులు ద్రవ్యాన్ని విద్యా ప్రచారానికి వినియోగించడం చాలా అవసరమని చెబుతూ, ఉదారులైన జాతీలు, ముఖ్యంగా, యీ దేవస్థానములాంటి మతసంస్థలు, క్రిస్టియన్ మిషనరీలలా విద్యా వ్యాప్తికానికి ముందంజవేసి తోడ్పడాలని, విజ్ఞప్తి చేశారు.

తరువాత, ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యంగారు, శ్రీ వెంకటేశ్వర స్త్రీల కళాశాల భవనమునకు శంకుస్థాపన చేశారు.

శ్రీ వెంకటేశ్వర కళాశాల (పురుషులది) భవనాలను, హాస్టలు భవనాలను చూచినతరువాత, సర్వవిధ వస్తు సంపన్నమై, సర్వాంగ శోభితమైన యింతటి బ్రహ్మాండమైన భవనాలను ప్రభుత్వం నిర్మించగలదా? అన్న సందేహం కల్గుతున్నదని మంత్రి సుబ్రహ్మణ్యంగారన్నారు. మంత్రి లెజిస్లేచరు హాస్టలు కన్న యీ కళాశాల హాస్టలే చాలా బాగున్నదని పుస్కలంగా డబ్బున్న వెంకటేశ్వరస్వామివో మానవ మాత్రులు పోటీచేయలేరని అన్నారు. పురుషుల కళాశాలకు మాదిరే, స్త్రీల కళాశాలకు గూడా మంచి భవనాలను, హాస్టలును కట్టించాలని సూచించారు.

"ఉన్నతవిద్య బీదలకు అందుబాటులో ఉండాలి"

అందరూ ఉన్నతవిద్య నభ్యసించాలంటే, విశ్వవిద్యాలయంవారు నిర్వయం, స్థాయి, ప్రమాణం చాలా హెచ్చుగా ఉన్నవని, బీదవారికి కూడా ఉన్నతవిద్య అందుబాటులో ఉండేందుకు సరికొత్త ప్లానులు తయారు చేయడం అవసరమని సలహాయిస్తు మంత్రి సుబ్రహ్మణ్యంగారిలా అన్నారు.

"విద్య నేర్చుకోవడానికి అన్ని సదుపాయాలున్నప్పటికి ప్రభుత్వం గ్రామప్రాంతాలలో అనేక ప్రాథమిక పాఠశాలలు ఉన్నప్పటికి, జనసామాన్యంలో బహు కొద్దిమంది మాత్రమే విద్య నేర్చుకొంటున్నారు. ప్రాథమికోపాధ్యాయుల జీతాలు పెంచితే, ప్రభుత్వం ఖర్చు పెరుగుతుంది. గాని, విద్య నేర్చుకొనే జనసంఖ్య మామూలుగానే ఉంటుంది. ప్రభుత్వ ఆదాయం యావత్తు విద్యకోసం ఖర్చుపెట్టినా, జనబాహుళ్యాన్ని విద్యావంతులుగా చేసేసమస్య, సమస్యగానే ఉంటుంది. కాబట్టి, అందరికీ చౌకగా, అట్టే ఖర్చు లేకుండా విద్యా అందుబాటులో ఉండే ప్లానులు తయారు చేయాలి. బాలబాలికలకు ఎలాంటి విద్య నేర్పాలి అన్న విషయంగూడా ఆలోచించాలి. విద్యార్థులు కళాశాలనుండి బయటపడుగానే భవిష్యత్ జీవితానికి సన్నద్ధులుగా ఉండేట్లు చేయాలి.

వృత్తికళాశాలలో అడ్మిషన్ల విషయం ప్రస్తావిస్తూ ప్రభుత్వానికి అదొక పెద్దసమస్య అయిందని ఆర్థిక మంత్రి సుబ్రహ్మణ్యంగారన్నారు. పట్టణాల్లో నగరాల్లో పెద్దపెద్ద భవనాలలో చదువుసాగించిన తరువాత విద్యార్థులు ఉద్యోగాలు దొరకని పక్షంలో పల్లెటూళ్ళలో ఉండలేకపోతున్నారు. అందువల్ల తాము నేర్చుకున్న విద్యయావత్తూ ఒట్టిదండుగగా భావించి నిరాశచెందడం జరుగుతోంది. అంతటితో కమ్యూనిజం అంటే విద్యార్థులకు మోజు కలుగుతోంది. ఒక్క తనయందు తప్ప, మిగతా అన్నింటిలోనూ విద్యార్థికి విశ్వాసం సడలుతుంది. పూర్వకాలంలో భగవంతునియెడ విశ్వాసము, తాత తండ్రులయెడ ఆదరం, సంస్కృతియెడ గౌరవం, యిలాంటివి బోధింపబడుతుండేవి. వర్తమాన కాలంలో అవన్నీ తుడుచుకు పోతున్నవి అని అన్నారు.

తరువాత విద్యా వ్యాపకానికిమించి కృషి చేస్తున్న దేవస్థానంవారిని మంత్రిగారు అభినందించారు. సమాజ జీవితంలో దేవాలయము ప్రాముఖ్యత యేమిటో తిరుమల తిరుపతి దేవస్థానంవారు గ్రహించడం ముదావహమైన విషయం అని అన్నారు. దేవస్థానం అధ్వర్యాన స్థాపింపబడిన యీ కళాశాలలో మిగతా కళాశాలల్లోనూదొరికే మామూలు విద్యేగాక దేశానికి యే విధమైన విద్యావిధానం మంచిదో ప్రయోగముల (ఎక్స్‌పరిమెంటు) ద్వారానిర్ణయించి, ఆ విద్యావిధానమును అనుసరిస్తూ మిగతా కళాశాలకు ఆదర్శప్రాయంగా వుండేట్లు చేయాలి. ఏ విద్యావిధానమైనా గ్రామీణ జీవితంతో సంబంధం ప్రవర్తిల్లునట్లుగా ఉండాలి" అని సలహా యిచ్చారు.

ప్రాథమిక విద్యావిధాన సంస్కరణ

తరువాత విద్యామంత్రి యం. వి. కృష్ణారావుగారు మాట్లాడుతూ యిలా అన్నారు: "జనాభాలో సగం ఇంకా నిర

చీరాల పురపాలక సంఘం

ముస్లింలకు, క్రిస్టియన్లకు రిజర్వు స్థానాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి

మంత్రి మాణిక్యవేలుగారికి సన్మానపత్రసమర్పణకు నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

చీరాల, ఆగస్టు 9: చీరాల పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ అన్నదాత నాగేంద్రుడుగారి అధ్యక్షతను నేటి సాయంకాలము 5 గంటలకు మ్యునిసిపల్ ఆఫీసులో కౌన్సిల్ అవసర సమావేశము జరిగినది.

మద్రాసు కార్పొరేషన్‌లో మంత్రులుగా చేసిన విధముగా చీరాల కౌన్సిలులోగూడా వార్డుల పునర్విభజన స్కీములో ఎక్స్‌నకు ముందుగా మహమ్మదీయులకు ఒక రిజర్వుస్థానము ఆంధ్ర క్రిస్టియన్లకు ఒక రిజర్వు స్థానము మంజూరు చేయుటకు మద్రాసు ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానింపబడెను. ఈ తీర్మానమును ప్రభుత్వమునకు అర్జెంటు టెలిగ్రాం ద్వారా పంపుటకు కమిషనరుగారు కోరబడిరి.

11 వ తేదీన చీరాలకు రానున్న మద్రాసు ప్రభుత్వ రెవెన్యూమంత్రి పుంగవులు గౌ॥ యం. ఏ మాణిక్యవేలు నాయకర్ గారికి కౌన్సిల్ తరపున స్వాగతపత్రము సమర్పించుటకు నిర్ణయిస్తూ అందుకుగాను ఖర్చులు క్రింద రు 50/-లు మంజూరు చేశారు. స్వాగతపత్రము సాయిదా కౌన్సిల్‌లో చదువబడెను. పదరు స్వాగతపత్రము కౌన్సిలర్లు సూచించిన మార్పులతో సమర్పించుటకు తీర్మానించబడెను.

మ్యునిసిపల్ ఆఫీసుకు ముందుగా పోవుదోడుకు మెరకపల్లాలు తీయించి, రెండు భాగములుగా మరమ్మతు చేయుటకు అంచనాలు తయారు చేయుటకు తీర్మానింపబడెను.

గుంటూరు జిల్లా యువజన కాంగ్రెసు

ధరలు తగ్గునట్లు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

తెనాలి, ఆగస్టు 10: యీ జిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఈ 4 వ తేదీన, బాపట్ల శివరామకృష్ణయ్యగారి అధ్యక్షతన జిల్లా కాంగ్రెసు సంఘ కార్యాలయంలో జరిగింది. మధ్యప్రదేశ్ గవర్నరుగా నియమింపబడిన డా॥ పట్టాభిగారిని, అభినందనతీర్మానము చేయుటకు, రిపబ్లిక్ అధ్యక్షులను అభినందిస్తూ తీర్మానించారు.

ఆహార ధాన్యాలపై కంట్రోలు తొలగించినందులకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ప్రస్తుతము, రోజురోజు పెరిగిపోతున్న ధరలను అరికట్టుటకు ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. జిల్లాలో, తాలూకా పట్టణ సంఘాలను ఏర్పాటు చేయుటకు ఆర్డరు సైజర్లను నియమించారు.

కాంగ్రెసు కార్యక్రమమును, గ్రామస్వరాజ్య ప్రచారము చేస్తూ, కాంగ్రెసు యువజన కాంగ్రెసు, శత్రువులను నిరిగా చేర్పించాల్సిందిగా యువజన కాంగ్రెసు వాదులను కోరుతూ మరో తీర్మానం చేశారు. (ఒ.ని.)

'పబ్లిక్ వర్క్సు శాఖలో ద్రవ్యదుర్వినియోగం లంచగొండితనం'

నిజానిజాలు తెలియవని మంత్రి రంగారెడ్డిగారి అభిభాషణ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

విజయవాడ, ఆగస్టు 10 "మద్రాసు రాష్ట్రంలోని యింజనీరు చాలా పరుగులు అందువలన నే భారత దేశంలోని యితర రాష్ట్రములనుండి మన యింజనీర్లను అరువుయివ్వవలసిందిగా విజ్ఞప్తులు వస్తుంటవి. కాని వాటిని సాధారణంగా ఎప్పుడూగూడా మన్నించుటకు యిష్టపడను మన రాష్ట్ర ఖర్చుతో తియారైన యింజనీర్లనుండి మనరాష్ట్ర ప్రజలు పూర్తి ఫలమును పొందుటకు వ్యాయమని, నా ఉద్దేశ్యము. ఈ విషయంలో కొందరి భవిష్యత్తుకు ఆటంకముకలిగించవలసి గూడా వస్తుంది. ఈ విషయంలో నేను కొంత కఠినాత్ముడనే గావచ్చు. కాని వ్యక్తుల ప్రయోజనాల కంటే మనరాష్ట్ర ప్రజలందరి ప్రయోజనాలు, వారి భవిష్యత్తుకు ఎక్కువ అధికత్వత యివ్వాలని, అది ధర్మమని నా అభిప్రాయం" అని మద్రాసు పబ్లికు వర్క్సు మంత్రి శ్రీ ఎన్. రంగారెడ్డిగారు యీ సాయంత్రము సుందరలలో ఆంధ్ర పవర్ సిస్టము ఉద్యోగులు చేసిన సన్మాన సందర్భంలో అన్నారు.

పబ్లికు వర్క్సు శాఖకు గాను కేటాయించిన డబ్బు చాలవరకు దుర్వినియోగమవుతుందని, యీ శాఖలోని ఉద్యోగులు లంచగొండులని చాల మంది బాధ్యతగల వ్యక్తులు విమర్శించారని, యిందులో ఎంతవరకు సత్యముందో తనకు తెలియదని అన్నారు. ప్రభుత్వం తరపున యీవిషయంలో ముఖ్యంగా రోడ్డు, భవననిర్మాణం, లేక ప్రాజెక్టు నిర్మాణంలో యింజనీర్లే డబ్బును ఖర్చు పెడుతుంటారని, అందువలన వారిపై గురుతరమైన బాధ్యత ఉంటుందని, ఆ ఉద్యోగంలో యున్న వ్యక్తి నిజాయితీపరుడుగా ఉండాలని అన్నారు. పబ్లికు వర్క్సుశాఖలో నున్న ఉద్యోగస్తులు ప్రజలలో నున్నయీ అపోహను తొలగించుటకు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

యింజనీర్ల చేతవాలనుగూర్చి ప్రస్తావిస్తూ ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో ఎంతమాత్రం సహాయం చేయలేకుండా యున్నదని, యింజనీర్లు తమకువచ్చే జీతవాలనుండి మాత్రమే గాక, ప్రజలకు సేవచేస్తున్నామనే సంతృప్తితో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

జీతానికి నిజంగా సేవచేసేవారు యింజనీర్లనని, ప్రకృతి శక్తి సంపదలను మానవుని అభివృద్ధికి వినియోగించేవారు వారేనని, జీతభాగ్యానికి, ముఖ్యంగా గ్రామస్థుని పురోభివృద్ధికి కృషి చేయవలసిందిగా యింజనీర్లకు విజ్ఞప్తి చేశారు.

విద్యుత్తునుండి ఎక్కువ సౌకర్యములు కలిగించవలసినదిగా ప్రజలనుండి నానాటికి ఎక్కువవుతున్నదని, యీ నాటికి మిగతరాష్ట్రములకన్నా మద్రాస్ రాష్ట్రంలోనే గ్రామస్థులకు విద్యుత్ సౌకర్యములు ఎక్కువ కలుగజేయబడినవని అన్నారు.

యీ ముఖ్యకాలంలో ప్రపంచం అంతా మహాయుద్ధంలో చిక్కుకొని పోయిందని, అంతవరకు ప్రజోపయోగకరమైన యంత్రి నిర్మాణంలో నిమగ్నమైన దేశాలు యుద్ధ పరికరాలు, మారణయంత్రాల నిర్మాణంలో నిమగ్నమై పోయినవని, అందువలన యుద్ధానంతరం ఆదేశాలు పునర్నిర్మాణ కృషిలో యున్నవని, అంగువలన మన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు కావలసిన యంత్రి పరికరాలు మనకు దొరకక పోయిన వని, అంగువలన మనం యీవిషయంలో కొంత వెనుకబడి యున్నామని అన్నారు.

మన దేశంలోని ప్రతిగ్రామంలోను విద్యుత్తును అందించినట్లయినచో కొద్దికాలములోనే 'ఆర్థిక విప్లవం' రాగలదని అన్నారు.

ఎలెక్ట్రికల్ సూపరింటెండెంటు శ్రీ పప్పు వెంకట్రామయ్య గారు మంత్రి రంగారెడ్డి గారిని గూర్చి పరిచయ వాక్యాలు పలికిరి.

శ్రీ యస్. కె. రామమూర్తిగారు వందనములు సమర్పించారు.

మంత్రిగారికి తేనీటి విందు చేయబడింది.

నందికొండ ప్రాజెక్టు: ప్రజల విజ్ఞప్తులు

మద్రాసు పబ్లికువర్క్సు మంత్రి శ్రీ యన్. రంగారెడ్డిగారు ఈ మధ్యాహ్నం ఆంధ్రపత్రిక విలేఖరితో మాట్లాడుతూ నందికొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని కోరుతూ ప్రతిదినం కనీసం రెండు మూడు విజ్ఞప్తులు వస్తుంటవని అన్నారు. భారత ప్రభుత్వాదేశానుసారం దర్యాప్తు పూర్తి అయిన 11 స్కీములు ప్లానింగు కమిషనువారికి మద్రాసు ప్రభుత్వం శిఫార్సు చేసిందని, నందికొండ, పులిచింతల ప్రాజెక్టులను గూర్చిన దర్యాప్తు ప్రభుత్వం చేయలేదని అందువలన వీటిని ప్లానింగు కమిషనువారికి శిఫార్సు చేయుటకు వీలు లేకపోయినవని, అంతేగాని పక్షపాత బుద్ధితో వీనిని శిఫార్సు చేయలేదనుట పరిణామైనదిగాదని శ్రీ రంగారెడ్డిగారు అన్నారు.

గుంటుపల్లి పంపింగ్ స్కీము: మంత్రిగారి హామీ

మద్రాసు పబ్లికువర్క్సు మంత్రి శ్రీ యన్. రంగారెడ్డిగారు గత రాత్రి యిక్కడికి వచ్చి ఈ ఉదయం గుంటుపల్లి పంపింగుస్కీము ప్రాంతాన్ని దర్శించారు.

త్రోవలో గొల్లపూడివద్ద రైతులు మంత్రిగారిని కలుసుకొని ఈ స్కీము క్రింద సాగు కావలసిన మాగాణికి నీరు యింతవరకు అందనందున సాగు కాలేదని విన్నవించుకొన్నారు. సేద్యము చేయుటకు ఈ సంవత్సరం గ్రాంతిగా పేనుకున్న కౌట్లు మంత్రిగారికి చూపించారు. ఈ స్కీము మే నెల మొదట ప్రక్రమంగా లేదని, అందువలన యీ స్కీమును ప్రభుత్వము తీసుకొని, విద్యుత్తుతో దీనిని పనిచేయించవలయునని కోరారు.

గుంటుపల్లి పంపింగుస్కీము తరపున శ్రీ తుమ్మలగంటి బాల వీరరాఘవయ్యగారు ఒక విజ్ఞాపన సమర్పిస్తూ ప్రభుత్వం దీనిని తీసుకొనవలసిందిగా కోరారు.

ఈ స్కీముక్రింద ప్రస్తుతము 5000 యకరాల ఆయకట్టులో 2800 యకరాలకు మాత్రము నీరు పరిగా అందుతున్నదని, కాని ఆయిలు యింజన్లు గాక, విద్యుత్తుతో యీ స్కీమును నడిపినచో షుమారు 10,000 యకరాలు మాగాణి పొగులోకి రాగలదని తెలియజేశారు.

తగు సహాయం చేయగలమని మంత్రిగారు అన్నారు.

జాగర్లమూడి స్కీము పరిశీలన వాయిదా

గుంటూరు, ఆగస్టు 10: పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి రంగారెడ్డిగారు నిన్న మధ్యాహ్నం తెనాలినుండి యిచ్చటికివచ్చి వెంటనే అమరావతి వెళ్లారు. అచ్చటినుండి లాంచిలో విజయవాడ వెళ్లుటకు కార్యక్రమం నిర్ణయించబడింది.

మొదట నిర్ణయించబడిన కార్యక్రమం ప్రకారం మంత్రిగారు నిన్న మధ్యాహ్నం మూడు గంటలకు బయలు దేరి జాగర్లమూడి పెద్ద గుంటూరు నీటి స్కీము విషయం 'పరిశీలించవలసి ఉంది. కాని ఏ కారణంవల్లనో ఆ కార్యక్రమం మార్చబడింది. మంత్రిగారు యిచ్చటి హైలెవెల్ రిజర్వాయరును మాత్రం చూచారు. (స్వ. వి.)

తమ్మిలేరు ప్రాజెక్టును వెంటనే నిర్మించాలి

నూజివీడు తాలూకా కాంగ్రెసు విజ్ఞప్తి

నూజివీడు, ఆగస్టు 10: 'నూజివీడు తిరువూరు చింతలపూడి తాలూకాలలో అదనంగా 2500 ఎకరాలభూమిని పాగులో తెచ్చి, యీ మెట్టతాలూకాలను స్వయం పోషకం చేయగల తమ్మిలేరు ప్రాజెక్టును వెంటనే నిర్మించాలి' అని నూజివీడు తాలూకా కాంగ్రెసు అడ్‌హాక్- కమిటీ క్రితివారం సమావేశమై తీర్మానించింది.

కమిటీ సమావేశం ఆలపాటి అప్పయ్యగారి అధ్యక్షతన తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో జరిగింది. ఇది రెండవ సమావేశం. రెండు సమావేశాలకు, కమిటీ అధ్యక్షులు పర్వత సేని వెంకటసుబ్బయ్యగారుహాజరుకాలేదు. ప.కృష్ణా కాంగ్రెసు అధ్యక్షు కార్యదర్శులైన పేటబాపయ్య, యిమటూరి కోటేశ్వరరావు గారలు, పుయ్యూరు కుమారస్వామిరాజా, నూకల రామస్వామిగారలు పలువురు తాలూకా కాంగ్రెసు కార్యకర్తలు సమావేశానికి హాజరైనారు. కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయవలసిన అవసరం గురించి, పేటబాపయ్య పుయ్యూరు కుమారరాజా గారలు ప్రసంగించారు. కురుపాం రాజా అకాల మరణమునకు సభ్యులు సంతాపము వెల్లడించారు.

ఇంకా యీ దిగువ తీర్మానాలు ఆమోదించారు.

ధాన్యం, బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి కనుక, చౌకడిపోలు యేర్పాటు చేయాలి. లోగడ సంకల్పింపబడిన గవర్నమెంటు హౌడ్ క్వార్టర్స్ హాస్పిటల్ నిర్మాణం ప్రారంభించాలి, మచ్చునిషేధము వచ్చి వృత్తులు పోయినవారికి ప్రభుత్వం భూములిప్పించాలి." (స్వ వి.)

కృష్ణాజిల్లా గ్రామాభ్యుదయ సంఘ కృషి

రోడ్డు పనుల వివరాలు

నూజివీడు, ఆగస్టు 10: కృష్ణాజిల్లా గ్రామాభ్యుదయ సంఘ సమావేశం ఇటీవల తిరువూరు తాలూకా విస్సన్నపేట గ్రామంలో కృష్ణాజిల్లా కలెక్టరు అస్వక్షతన జరిగినది. జూన్ నెలలో జరిగిన పనులను వివరిస్తూ, గ్రామాభ్యుదయ శాఖాధికారి, పి. సత్యనారాయణగారు నివేదిక చదివారు. అందులో యీ వివరాలు వున్నవి

భగవాన్ పురంనుండి తునికిపాడుకు రెండు మైళ్ల రోడ్డు నిర్మాణం పూర్తి అయింది. పెదకొమరుకుండి గంపలగూడెం రోడ్డుకూడా పూర్తి అయింది. పోలిశెట్టిపాడునుండి తిరువూరు విజయవాడ రోడ్డును కలుపుతూ వేసే అడ్డరోడ్డు యింకా ఒక ఫర్లాంగు పూర్తి కావాల్సి ఉన్నది. తిరువూరు రాజపురం రోడ్డునుండి రాజవాలెంరోడ్డు నిర్మాణం ఒక మైలు పూర్తి అయింది.

నూజివీడు ఫీర్కాలో గుంటూరు రోడ్డునుండి సేరీపరపన్న పాలెం కు 7 ఫరాంగుల మట్టిరోడ్డు వేయుట పూర్తి అయింది.

నూతులు

తిరువూరు ఫీర్కాలో 6 నూతులు త్రివ్వకం పూర్తి అయినది. 4 నూతులకు రాతికట్టు త్వరలో కట్టేదరు నర్సాపురంలోని మంచినీళ్ళ చెరువు అభివృద్ధిపరచు పని పూర్తి అయినది 6 నూతులు త్రివ్వబడినవి రాతికట్టు కట్టవలసి ఉన్నది.

నూజివీడు ఫీర్కాలో మల్లవల్లిగ్రామంలో నూతిపని పూర్తిఅయినది నూగొండపల్లి సీతారాంపురం గ్రామాలలో 2 నూతులు పూర్తి అయినవి అనంతసాగరంలో బావి 42 అడుగుల లోతు త్రివ్వినా జలపడలేదు. అత్యవసరమైన పనుల నిమిత్తం కలెక్టరుగారు తమ డిస్క్రిషనరీ గ్రాంటుల నుండి తిరువూరుఫీర్కాకు 1700/-లున్ను విస్సన్నపేట ఫీర్కాకు 1500, నూజివీడు ఫీర్కాకు 1500/- మంజూరు చేశారు.

రేకుల్లె యనమదల గ్రామాలలో ఎలిమెంటరీ పాఠశాలలు వెంటనే పెట్టవలసిందిగా కలెక్టరు ఉత్తర్వులు చేశారు.

1958 జనవరిలో విస్సన్నపేటలో, వ్యవసాయ, పశుప్రదర్శనం పెట్టుటకు ఆమోదింపబడినది.

జంకలపాలెంకు తలపెట్టబడిన రోడ్డు—ఆ గ్రామప్రజలు (20 యింగ్లు అంతి మహమ్మదీయులు) మూడోవంతు భరించుటకు అంగీకరించనందున రద్దు చేయబడింది. పెనుగొలను తునికిఫాడు రోడ్డును కలుపుకూ రాజవరంనుండి రోడ్డు వేయవలసినదిగా గ్రామస్థులు కోరుటచే ఆ రోడ్డు నిర్మాణము నకు కమిటీవా రామోదించారు

మొట్టమొదటగా తిరువూరు ఫీర్కాకు శేటాయించిన మొత్తంలో 45446/- నూజివీడు ఫీర్కాకు శేటాయించిన మొత్తంలో 18479/-లు యింకా ఖర్చు కాలేదు.

1958 మార్చి మాసాంతమునకు తిరువూరు నూజివీడు విస్సన్నపేట ఫీర్కాలలో ప్రస్తుతం అమలులో వున్న 64 పనులను పూర్తి చేయుటకు గాను, విస్సన్నపేట ఫీర్కాకు 15 వేలరూ.లు నూజివీడు ఫీర్కాకు 80 వేల రూ.లు మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కమిటీవారు తీర్మానించారు.

ఈ సారి సమావేశం ఆగస్టు 28 వ తేదీ నూజివీడుఫీర్కా శేరీ సరపన్న పాలెంలో జరుపుటకు నిర్ణయింపబడింది. (స్వ. వి.)

మద్దికెరకు విద్యుచ్ఛక్తి సప్లయి

మద్దికెర, ఆగ 4: ఇటీవల ఈ పట్టణ కాంగ్రెసు కమిటీ సమావేశమై 7 మైళ్ల దూరంలో ఉన్న గంతకల్లునుంచి, ఈ గ్రామమునకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

స్థానిక ఆస్పత్రిలో, ఎక్కువ అర్హతగల వైద్యులను నియోగించవలసిందిగా కర్నూలు జిల్లాబోర్డువారిని కోరుతూ తీర్మానించారు. ఇక్కడి బ్రాంచి పోస్టాఫీసును సబ్ ఆఫీసుగాతీర్చాలని పోస్టలు డిపార్టుమెంటువారిని అర్థిస్తు యింకో తీర్మానం చేశారు. (ఒ. వి.)

నిర్బంధ ప్రాథమిక విద్య విస్తరణ

స్థానిక స్వపరిపాలనశాఖమంత్రి శ్రీ శంకరరెడ్డి ఉద్బోధ

మధుర, ఆగస్టు 11: ఇప్పుడు పెద్ద గ్రామాల్లో నేర్పుతున్న నిర్బంధ ప్రాథమిక విద్యను చిన్న గ్రామాలకు గూడా విస్తరింప జేయాలని స్థానిక స్వపరిపాలన శాఖమంత్రి శ్రీ ఎస్. శంకరరెడ్డిగారు నేటి ఉదయము మధుర జిల్లాబోర్డువారి ఆహ్వానపత్రానికి సమాధానమిస్తూ ఉద్బోధించారు. స్వాతంత్ర్యం చేకూరిన తరువాత యిందుకై సర్వప్రయత్నాలు జరుగుతున్నవని చెప్పుతూ మంత్రి ఇలా అన్నారు. "వయోజన వోటింగ్ హక్కు చేకూరినప్పటికీ దాని ప్రాముఖ్యమును ప్రజలుగ్రహించడం లేదు దైనందిన సమస్యలు వారికి అర్థమవడం లేదు. జీతము నందలి ప్రజలందరు విద్యావంతులైతే దైనందిన పరిపాలనలో వారు సముచితమైన పాత్ర వహించ వీలవుతుంది. ఇటీవల జరిగిన ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు వ్యయం చేశారు. ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు నిరక్షరాస్యులవడం వల్లనూ, చిహ్నాలద్వారా, రంగులద్వారా వారు వోటు చేయాల్సి వచ్చుట చేతను యింత ద్రవ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాల్సివచ్చింది. వయోజనులలో నిరక్షరాస్యత నిర్మూలనయ్యేవరకు ప్రజాస్వామ్యము జయప్రదంగా కొనసాగదు.

రైల్వే పాస్సుద్వారా వసూలైన రు॥ లక్షల రూపాయిలను పాఠశాలా భవనాల నిర్మాణానికి వుపయోగించుకో నివ్వాలనే ప్రార్థన విషయమై ప్రస్తావిస్తూ ఇది విధానమునకు సంబంధించిన విషయమనీ, దీనప్పటికీ తాను తన తోడి మంత్రులతో ఆలోచించి చేయగలిగినదంతా చేస్తానని మంత్రి అన్నారు.

ఎక్కువ పాఠశాలలు స్థాపించడానికి రు॥ లక్షలు ఋణం యివ్వాలనే ప్రార్థన విషయమై ప్రస్తావిస్తూ ఈ మొత్తములో కొంతైనా మంజూరు చేయవచ్చునని మంత్రి అన్నారు.

కోనసీమ తంతితపాలా ఉద్యోగుల సభ

కొత్తపేట, ఆగస్టు 10: కోనసీమ తంతితపాలా ఇ. డి. శాఖ పనివారల యూనియన్ మహాసభ తటవర్తి శ్రీరాములుగారి (రిటైర్డుపోస్టలు ఇన్‌స్పెక్టరు) అధ్యక్షతన, యీ రోజు తేదీన యిచ్చట జరిగినది. అధ్యక్షులు శ్రీ రాములుగారు, శాఖ కార్యదర్శి రావుగారు తంతి తపాలాఉద్యోగుల కష్ట నిష్టురాలను వివరిస్తూ ఉపన్యసించారు. జిల్లా యూనియన్ కన్వీనరు కె. నేనే టి సుందర రామారావుగారు, యూనియన్ ఆవశ్యకతను స్పష్టం చేశారు. ఇ. డి. శాఖ ఉద్యోగులు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తమ కష్టనిష్ఠురాలను విన్నవించుకొంటున్నప్పటికీ ప్రభుత్వం అనాదరణ చూపుచున్నదని నేటివరకు న్యాయమైన ఒక్క కోర్కె నుగూడా నెరవేర్చలేదని అన్నారు.

ప్రాంతీయ యూనియన్ కార్యనిర్వాహక వర్గమును ఎన్నుకొన్న తరువాత, సభవారు, ఇ. డి. శాఖ ఉద్యోగుల కనీస కోర్కెలను—జీతముల హెచ్చింపు, అఫీసుఅడ్డ, మొదలైనవి—నెరవేర్చవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. (ఒ. వి.)

శ్రీ బొడ్డపాటి పూర్ణ సుందరరావుగారి షష్టిపూర్తి విరాళాలకు విజ్ఞప్తి

షష్టిపూర్తి ఆహ్వాన సంఘ కార్యదర్శి ముత్తేవి రంగాచార్యులుగారు యీ విజ్ఞప్తి చేస్తున్నారు:

"శ్రీ బొడ్డపాటి పూర్ణ సుందరరావుగారి షష్టిపూర్తి గుడివాడలో జరుపనిర్ణయించబడ్డది. ఏ తేదీన జరుపబడునో ఆ వివరాలు అన్నీ మున్ముందు తెలియజేస్తాము. మూగోరికను మన్నించి ఇంతవరకు రు. 465-0-0 లు విరాళాలు పంపారు. ఆ రోజున పంతులుగారికి కనీసము రు. 1116/-లు నిధిని సమర్పించ వలచాము. ఆంధ్రదేశంలోని పల్లె ప్రజలందరిని పంతులుగారి పేరు చిరపరిచితమే. వారి సేవాపరత్వము గురించి నేను ప్రత్యేకంగా తెలియజేయు నక్కరలేదు 1928 వ సం॥ రమువుంచి పల్లె ప్రజలలోని అవిద్య, అనైక్యత, అశాంతి నివారణ కొరకు విజవాడ, గుంటూరు, ఏలూరు, నిడింద్రాబాదులలో కళాశాలలను నెలకొల్పి విద్యాదానం చేస్తూన్నారు. వయోజన విద్య, పంచాయితీ, సంఘాలు మొదలగు విషయాల్లో బోధన చేసి, చాలామందిని తయారు చేశారు. ఇలాగే గ్రామోద్యోగులకు శిక్షణ ఇస్తూ వారికికూడా ఉచితరీతిన సేవ చేయాలన్నారు. బాపూజీ మార్గాల ప్రబోధకై గ్రామోద్ధరణ పత్రికను 8 సం॥ రాలనుంచి నడుపుతున్నారు. ఇట్టి మహనీయుని షష్టిపూర్తిని దిగ్విజయంగా కొనసాగించుటకై, విరివిగా విరాళాలు పంపి లోప్పడి గోరుచున్నాను. విరాళములు, బి. హెచ్. సుబ్బారావుగారు, కోశాధికారి C/o గ్రామోద్ధరణ ఆఫీసు, విజయవాడకు పంపగోరెదను.

క్రీడారంగం:

ఇండియా - గ్లస్టర్ షైర్ క్రికెట్ మాచ్

అధికారి బాటింగ్ నైపుణ్యం

చెల్టెన్‌హామ్ ఆగస్టు 11: ఇండియా గ్లస్టర్ షైర్ క్రికెట్ మాచ్‌లో నేడు అధికారి బాటింగ్‌లో అద్భుత నైపుణ్యం చూపించి, 60 పరుగులు తీసి అవుటు కాకుండా నిలిచాడు.

శనివారంనాడు, మాచ్ మొదటి రోజున, ఎవరూ ఔటు కాకుండా 96 పరుగులు చేసి గ్లస్టర్ షైరు నేడు రెండో రోజున 150 నిమిషాలలో మరి 102 పరుగులు మాత్రం చేసి అంతా అవుటు అయారు.

వీరి ఇన్నింగ్స్ సమాప్తి చేయడంలో ఘడ్కర్, గులాం అహ్మద్ లస్టిక్ బాలింగు బాగా పనిచేసింది.

తర్వాత ఇండియాటీము బాటింగ్ ప్రారంభించి నేటికి ఆట ముగిసే సరికి 8 వికెట్లకు ఎక్స్ట్రా సహా 119 పరుగులు మాత్రం చేయగలిగారు. అధికారి ఒక్కడే బాలింగును సాహసంతో ఎదుర్కొన్నాడు. రాయ్ 11 మంత్రి 3, హజారే 2, మంజ్రేకర్ 7, ఉమ్రిగర్ 7, ఘడ్కర్ 1, గయక్వాడ్ 5, రామ్‌చంద్ 7, పరుగులు చేశారు.

అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు ఇండియా టీము

అహమ్మదాబాద్, ఆగస్టు 11: మాస్కోలో జరుగనున్న అంతర్జాతీయ వాలీబాల్ పోటీలలో పాల్గొనే ఇండియా టీము నేడు విమానంలో కొచ్చిలు బయలుదేరారు. అక్కడి నుంచి మాస్కో వెడతారు.

ఈ టీములో ఈ దిగువ వారున్నారు: సోమనాథ్ (కాప్టెన్), గురుదేవ్ సింగ్; అమీర్ చంద్, జైగోపాల్, డి. ఎన్ తివారీ లాల్జీ ప్రసాద్; మోహన్ లాల్, సత్యప్రకాష్, ఎన్. ఎస్. చాందా, వెంకటేశ్, సులేమాన్, మాదాసామి, ఘటర్జీ.

నిడదవోలు బాడ్మింటన్ పోటీలు

నిడదవోలు, ఆగస్టు 11: స్థానిక రైల్వే రిక్రియేషన్ క్లబ్బువారు బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. చుట్టుప్రక్కలనుండి 14 టీములు పోటీలలో పాల్గొన్నవి. లింగమూర్తి హోనపేట టీములు ఫైనల్‌కు నిలిచినవి. మొదటిటీము నెగ్గినది. నెగ్గిన టీములో పాల్గొన్న దుర్భా శ్రీరామశాస్త్రి, కురాశం సత్యనారాయణ గార్లకు బహుమతులిచ్చారు. నిర్వాహకులు చామర్తి సూర్యనారాయణమూర్తిగారు, పాల్గొన్న టీములకు కృతజ్ఞతలెల్పారు. (స్వ. వి.)

రాజమండ్రి చెడుగుడు పోటీలు

రాజమండ్రి, ఆగస్టు 11: శ్రీ స్వతంత్ర ప్రేమీమండలివారు వారము రోజులుగా యిచట జరుపుచున్న చెడుగుడు పోటీ పందెములు నిన్నసాయంత్రముతో ముగిసినవి. ఫైనల్సులో గెలిచిన ప్రేమీమండలి క్లబ్బు టీము వారికి పెండిష్టిలు, ఫైనల్సుకువచ్చిన ఆంధ్రకేసరీ క్లబ్బువారికి పెండికప్పు బహుమానము లిచ్చారు. (స్వ. వి.)

రేడియో

గురువారం ఆగస్టు 14 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు. 7-15 మద్రాసు (బి) వలె, 7-30 మద్రాసు వలె. 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1 మద్రాసు (బి) వలె, 1-30 మద్రాసు (ఎ) వలె, 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 పి. సుశీల (గాత్రం), 5-50 షేక్ మదీనాసాహెబ్, 6-10 స్థానిక ప్రకటనలు. వాతావరణం, 6-20 గీతమంజరి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీత శిక్షణ 7-45 నిష్పెనలు, పాసులు నాటక (రచన. గోరాశాస్త్రి), 8-15 పిస్సార్ హుస్సేన్ ఖాన్ (రి) 8-30 పి. సుశీల (గాత్రం), 9 ఆంగ్లమున వార్తలు, 9-15 గీతావళి. వై కారదాదేవి.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-15 తమిళమున వార్తలు, 7-30 డి. యస్. వీరరాఘవన్, టి. యస్. వేదాంతం (జంట గాత్రములు) 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం), (మహిళోపయోగపడలి) 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వార్తలు, 1-50 గానమంజరి రి. 2 తమిళమున వార్తలు, 2-10 మద్రాసు (బి) వలె. 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 4-30 పాశ్చాత్య సంగీతము (రి).

సా॥ 5-30 యం. వి. నటరాజసుందరం: నాదస్వరం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-20 కె వసంతాకృష్ణన్, 7 క్లారినెట్, నిలయవిద్వాంసుడు, 7-15 తమిళమున వార్తలు, 7-30 చెన్నైపరిక్ కుటుంబంగళే: సుంకువార్ (తమిళ ప్రసంగం), 7-45 మద్రాసు (బి) వలె, 8-15 రాగం, తానం, పల్లవి, వి. దొరైస్వామి అయ్యంగార్: పిల్లన, 9 ఆంగ్లమున వా॥, త్యాగరాజుగారి "ప్రహ్లాద భక్తవిజయం" (ఆంగ్ల ప్రసంగం), 9-30 మద్రాసు (బి) వలె, 10 పాశ్చాత్య సంగీతం (రి),

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 యం. యస్. సుబ్బలక్ష్మి (రి), 7-30 మద్రాసు (ఎ) వలె,

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1 ఎస్. పి. వసంత కోకిలం (రి), 1-30 ఆంగ్లమున వా॥, 1-40 గీతమంజరి (రి), 1-50 తెలుగున వా॥, 2 దిల్రూబా నిలయ విద్వాంసుడు, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 4 మద్రాసు (ఎ) వలె,

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె, 6-20 ఆలీ అక్బర్ ఖాన్: హారోవ్ (రి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 తెలుగున వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. చెన్నపట్టణములోని పేరొందిన కుటుంబములు (ప్రసంగం), 7-45 గీతమంజరి (రి), 8 కర్నాటదేశీ జానపద గేయాలు, 8-15 మద్రాసు (ఎ) వలె, 9-30 కడలూర్ యం. సుబ్రహ్మణ్యం, 10 గానమాలిక (రి),

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 ఎస్. యల్. యస్. శాస్త్రి. వయొలిన్, 7-45 ఖ్యాల్: పరజ్ (బాయారావ్ దామే) 9 ఉర్దూలో వార్తలు,

మ॥ 12-30 మధురగాన్(రి), 12-50 మహారాష్ట్రమునవా॥, 1 శ్రీసంసార్, 1-30 ఆంగ్లమున వా॥, 1-40 గేయావళి (రి), 1-50 తెలుగున వా॥,

సా॥ 5-30 బాలవినోదం, 6 ఆంగ్లమున వా॥, 6-10 స్థానిక

పెండరు నోటీసు

1952-58-వ సంవత్సరమున యీ క్రింద కనబరచిన పనులు చేయుటకు గాను వేలు వేసిన పెండర్లు యీ క్రింద పంతికను చేసినవారికే 21-8-1952-వ తారీఖు సాయంత్రము 4 గంటలవరకు తీసికొనబడును. కావలసిన వివరములు పంచాయతి బోర్డు ఆఫీసునందు పని చేయుకాలమునందు విచారించి తెలిసికొనవచ్చును

పనుల వివరము.	ఎస్టిమేటు మొత్తము
1. కుంటూరాము నుండి తిక్కయ్య దర్గవరకు గల కాలువ రోడ్డు రిపేరు ...	రు. 680/-
2. బస్సు స్టాండునుండి తాతా కాలవ్వెరోడ్డు రిపేరు ...	రు. 870/-
3. శ్రీ అయ్యటి నాగిరెడ్డి గారి ఇళ్ళటిమండి పెద్ద పీర్లచావిడివరకు కిడుకు సింగు రోడ్డు రిపేరి.	రు. 810/-
4. రోట గారిపాలి రిపేరి... ...	రు. 150/-
5. పూలభావి రిపేరి...	రు. 250/-

(సం) యం కృష్ణారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పంచాయతి బోర్డు, ఆత్మకూరు.

మనోహ్లాదమైన చల్లదనం హాయికలిగించును

బెంగాల్ కెమికల్ వారి
గోల్డెన్ అమ్లా
తల నూనె

దాని శాశ్వత, సువాసన పోటిలేనివి. పుష్కలముగా శిరోజములను పెంచుటకు ప్రశస్తమైనది.

నేటి నుండి వాడటం మొదలు పెట్టండి. పెద్ద సీసాలన్నిటిలోను దొరకును.

బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్
ఏజంట్లు:
ఎస్. దేవాయ్‌గొండర్ & కంపెనీ,
41, బందరువీధి, మద్రాసు.

32 సంవత్సరముల అనుభవము గల
రెడ్డి అండ్ కో.. (రజిస్టర్డ్)
సర్వమేహచర్మరోగ నిపుణులు
కుష్ఠు, బొల్లి కిగ్యారంటీచికిత్స
కలిగాగు & చిలము
రెడ్డి అండ్ కో., గోపాలపురం
(వయా తణుకు, తూ.గో. జిల్లా)

AT HALF PRICE
7500 Watches Being Offered
On independence Anniversary
— Each Guaranteed 5 Years —



prices — Actual & Sale
5 Jewels R/gold ~~50/-~~ 29/-
15 Jewels R/gold ~~75/-~~ 37/8

Water-Proof : Shock Proof
15 J. Stainless Steel ~~60/-~~ 40/
17 J. Stainless Steel ~~90/-~~ 45/-

Sutable for both Gents & Ladies
Fancy Chrome ~~36/-~~ 18/-
4 Jewels R/Gold ~~40/-~~ 20/-
15 Jewels R/Gold ~~65/-~~ 32/8

TABLE CLOCK
Swiss ~~28/-~~ 14/-
Eng ~~32/-~~ 16/-
U.S A ~~36/-~~ 18/-
For Radium dial Rs 2/- extra

YOUNG INDIA WATCH Co
Post Box No 6744, Calcutta 7

అద్దె కంట్రోళ్ల అర్జీ: కోర్టు విచారణ

హైదరాబాదు హైకోర్టు తీర్పు

హైద్రాబాద్, ఆగస్టు 11: బాకీ పడిన అద్దెవసూలుకై సివిల్ కోర్టులో జరుగుతున్న ఒక కేసు విచారణ వ్యవహారాలను ఆపిపెట్టుటకు అద్దెదారుసభ్యుడైన అద్దె నిర్ణయించ మని రెంట్ కంట్రోలరుకు పెట్టుకున్న అర్జీ తగిన కారణం కాజాలదని చేసు హైద్రాబాద్ హైకోర్టులో న్యాయమూర్తి పి. శి. రెడ్డిగారు తీర్పు చెప్పారు. స్మాల్ కాజ్ కోర్టు తీర్పుపై ఒకానొక అద్దెదారు పెట్టుకున్న రివిజన్ దరఖాస్తును ఆయన కొట్టివేశారు.

నెలకు 4రూ అద్దె యిచ్చే మరుతుపైన ఆ అద్దెదారు ఒకానొక యింటి భాగంలో నుంచి ఒక యింటిని గుత్తకు పుచ్చుకొన్నాడు. కాని 16 నూనాల అద్దె బాకీపడినాడు. దాని వసూలుకై ఇంటి భాగంలో కోర్టులో కేసు దాఖలు చేసిన పిమ్మట, ఆ అద్దెదారు ఆయింటికి సభ్యుడైన అద్దె నిర్ణయించ మని కోరుతూ అద్దెల కంట్రోలరుకు ఒక అర్జీ పెట్టుకొని, ఆ అర్జీని బట్టి యం ఫైసలయ్యేవరకూ ఈ అద్దె బకాయి కేసు విచారణను ఆపిపెట్టమని స్మాల్ కాజ్ కోర్టుకు మనవి చేసుకున్నాడు. కాని ఆ కోర్టువారు ఆ మనవిని నిరాకరించారు. అరిచేతి మీదట ఆ కాపురస్థుడు హైకోర్టుకు పైరివిజన్ దరఖాస్తు దాఖలు చేసుకున్నాడు.

హైదరాబాదు కోటీశ్వరునికి కఠినశిక్ష

తప్పుడు దస్తావేజులు వాడిన ఫలితం

బొంబాయి, ఆగస్టు 11: ముబారక్ అలీ అహ్మద్ అనే ఒక కోటీశ్వరుడైన హైదరాబాదు వ్యాపారస్థునికి బొంబాయి అడిషనల్ సెషన్సు న్యాయమూర్తి యం. షెలత్ గారు నేటిదినం మిత్తం మూడున్నర సంవత్సరాల కఠినశిక్షా, 15 వేల రూపాయల జుల్మానా విధించారు. ముద్దాయి మోసం నేరమూ, తప్పుడు దస్తావేజులను అసలు నిజమైనవాటివిగా వాడిన నేరమూ అక్షరాలా చేసినట్లు ఒకటి కొనిమిదిమంది మెజారిటీతో జూరర్లు నిర్ణయించారు.

భూదాన యజ్ఞం

హైద్రాబాద్ ప్రభుత్వఉత్తర్వులు

హైదరాబాదు, ఆగస్టు 11: భూములేని బీదరైతులకు పంచిపెట్టడానికై ఆచార్య వినోబాభావే గారికి దేశంలోని పలుయూలల నుంచి విరాళాలు విస్తారంగా ఇంకా వచ్చిపడుతూనే ఉన్నందువల్ల అందుకు సంబంధించి 1951 లో అమలు జరిపిన హైదరాబాదుభూమి రెవిన్యూ ప్రత్యేకనియమ నిబంధనల ఉత్తరువును మరి మూడేండ్లపాటు అమలులో ఉంచుతూ ఉండగలందులకు హైదరాబాదు ప్రభుత్వం వారు నిశ్చయించారు. ఈ నియమాలు ఆదిలో అసలు ఒక సంవత్సరానికి మాత్రమే విధింపబడినవి. ఆ గడువు కూడా మొన్న జూలై 27 వ తేదీతో అఖరైపోయింది.

ఎ. ఐ. సి. సి. కి

హైదరాబాదు సభ్యులు

హైదరాబాదు, ఆగ 11: హైదరాబాదు ప్రదేశ్ అడ్‌హాక్ కాంగ్రెసు కమిటీవారు ఈనెల 17 వ తేదీనాడు భువనగిరిలో సమావేశమై, ఎ. ఐ. సి. సి. కి హైదరాబాదు సభ్యులను ఎన్నుకొంటారని ప్రదేశకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి యివాళ ప్రకటించారు.

నవచైనా పంచవర్ష ప్రణాళికకు నాంది

ప్రభుత్వంలో యంత్ర పరిశ్రమలశాఖ స్థాపన

హాంగ్ కాంగ్, ఆగస్టు 11: వర్తక మంత్రివర్గశాఖను రద్దు చేసి, చైనా విదేశ వర్తక వాణిజ్యాల ప్రత్యేకశాఖను ఏర్పాటు చేసినట్లు ఇవాళ ఇక్కడ వినిపించిన పెకింగు రేడియోవార్త తెలుపుతున్నది.

యాంత్రిక పరిశ్రమల మొదటి, రెండు మంత్రివర్గాలు వాస్తు, ఇంజనీరింగు, భూగర్భ ఆహారమంత్రివర్గాలు కూడా ఏర్పాటు చేసింది.

అట్టాబరులోనో, సమంజసులో నో ఆచరణకు పెట్టనున్న చైనా మొట్టమొదటి పంచవర్షప్రణాళికకు పూర్వాంగ మేతన కొత్త నియామకాలని ఇక్కడి పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

ప్రభుత్వ పరిపాలన, పత్రికల పరిపాలనకూడా రద్దుపుతాయనిన్నీ పెకింగు రేడియో చెప్పింది.

ఈ నిర్ణయాలను ఈనెల 7-వ తేదీనాడు జరిగిన సమావేశంలో సెంట్రల్ పీపిల్స్ గవర్నమెంటు కౌన్సిలు చేసింది, ఆ సమావేశానికి మావో సే టుంగ్ అధ్యక్షత వహించాడు.

1952 లో చైనా 41.5 శాతం ఎక్కువ రివిన్యూ వసూలు చేస్తుంది. 1951 బడ్జెటులోకన్నా 55.52 శాతం ఎక్కువఖర్చు పెడుతుందనికూడా ఆ రేడియోవార్తద్వారానే తెలుస్తున్నది.

కొత్త మంత్రివర్గ నియామకాలిచియాంగ్ కీయాంగ్ పింగ - ఉపప్రధాని; యేచీమువాంగ్ - విదేశ వర్తకమంత్రి; ఛైక్‌పాక్ - వాణిజ్యమంత్రి; లీసిక్యాంగ్-భూగర్భ శాస్త్రమంత్రి; కాంగ్ పాయ్-ఆహారమంత్రి.

పంచవర్ష ప్రణాళిక అమలుకు కావలసినధనం

మార్గాన్వేషణకై సెప్టెంబరులో వివిధరాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 12: పంచవర్ష ప్రణాళికను అమలు జరపడానికి కావలసిన ధనాన్ని సేకరించే మార్గాలపై తగు నిర్ణయాలను తీసుకోటానికి సెప్టెంబర్ మాసంలో వివిధ రాష్ట్ర ప్రధానులను భారత ప్రభుత్వం సమావేశపరచనున్నది.

ప్రణాళిక రచన ఇంకా పూర్తికాలేదు. బహుశా సెప్టెంబర్ మాసాంతంలోనే ప్రణాళిక బహిర్గతం కావచ్చు.

చిత్తు ప్రణాళిక ప్రకారం దాదాపు రూ 1500 కోట్లు ఈ రేఏళ్ళ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరం. కాని అసలు ప్రణాళిక రచనకు వచ్చేటప్పటికి అది దాదాపు రూ 2000 కోట్లు అయిందని చెప్పబడ్తోంది. ఈ రూ 500 కోట్ల అదనపు మొత్తం- అంటే ఒక సంవత్సరపు దేశాదాయం- ఎక్కడ నుంచి లభిస్తుందో, ఆర్థిక మంత్రి శేల్వవలసి ఉంది. దీనికి మూడే మార్గాలు ఉన్నాయి. 1 విదేశీ సహాయం 2 కొత్త పన్నులు 3 నోట్లను అధికంగా ముద్రించటం. ఈ మూడు మార్గాలను అవలంబించక తప్పదనే ప్రభుత్వపు ఆర్థిక వర్తుల అభిప్రాయం అని తెలుస్తోంది. అయితే విదేశీసహాయం మనం అనుకున్నట్లు, ఆనుకున్నంత లభించేదికాదు. కొత్తపన్నుల పట్ల వ్యతిరేకతను రేకెత్తగలిగినవారి శక్తి ప్రభుత్వ దృష్టికి కొంత పెద్దదిగా కనపడ్తోంది. అన్ని వర్గాల ప్రజలకు పన్నులను ఇచ్చుకునే తాహతు ఇంక ఏమీ లేదు అని కొందరు భావిస్తున్నా, పన్నుల నిర్ణయంలో అనేక అదాయాలు లెక్కకు రాకుండా పోతున్నాయనికూడా మరి కొందరికి అనుమానాలు లేకపోలేదు. పరోక్షపు పన్నులను విధించే అవకాశం లేనట్లే. ఇక ప్రత్యక్షపుపన్నులు - భూమిశిస్తు పాతిశిస్తుల క్రింద నిర్ణయింపబడింది - కాని దానిని ఏ కొద్ద పెంచటానికి గూడా ఏ రాజకీయవాది ఒప్పుకోడు-వ్యవసాయాదాయాలపై పన్నువేయటంకూడా రాజకీయవాదులకు ఇష్టంలేనట్లే భావించాల్సివస్తోంది. మరణ సుంకాలవల్ల ఆదాయం వస్తుంది కాని ఆ సుంకాలు ఇప్పుడప్పుడే వచ్చేసూచనలులేవు. కాబట్టి ప్రస్తుత స్థితి ఏమంటే ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు-ప్రజలు ఎలాఇస్తారో అవగాహన కావటంలేదు-పన్నులకు ప్రతి వారు వ్యతిరేకులు-అందరికీ అభివృద్ధికావాలి త్వరలో పన్నుల విషయమై అన్నివిధాలు సేకరించి, తగు సంస్కరణలను సూచించడానికి ఒక పన్నుల విచారణ సంఘాన్ని ప్రభుత్వం నియమించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇట్టి సంఘపు నియామకం గత సంవత్సరమే జరుగుతే, ప్రణాళికఅమలుకు చక్కటి దోహదం కలగకేనివట్లయ్యేది. రాష్ట్రీయ స్వపరిపాలన సిద్ధాంతం ఎంత వాంఛనీయమైనప్పటికీ-పన్నులను విధించటంలో కేంద్రవిధానాలకు అనుగుణంగా రాష్ట్రాలు ప్రవర్తించటం మంచిదని ప్రభుత్వంలో చాలామంది భావిస్తున్నారు.

పోతే "వాణిజ్య ముద్రణాలయం" పైన ఎంతవరకు డబ్బుకోసం ఆధారపడవచ్చుఅనేది ప్రశ్న. అదనంగా కొన్ని కోట్లు అక్కడ మళ్లీ ఉత్పత్తి కాక తప్పదల్లేనేవుంది. నోట్లనిలువకు సరితూగే పండిబంగారాలు లేకున్నా, అంతకు తగినయంత్రపామగ్రి అయినా ఉండాలి. లండన్‌లో మనకున్న స్టెర్లింగ్ నిల్వల వలన ఎంత అవసరపామగ్రి మనకు సకాలంలో లభిస్తుందో కూడా గట్టిగా చెప్పటం కష్టం. మనదేశం అమెరికా నుంచి దాదాపు 250 కోట్లు-ఏ రూపంలో నైనా తేనేమి - ఇప్పటికి పుచ్చుకుంది. ఇంగ్లండ్ ఇంతకు 28 రెట్లు అమెరికా నుంచి స్వీకరించింది. ఇంగండ్‌లో ప్రజలెవ్వరూ - ఆదేశం ఇండియాకంటె 28 రెట్లు అమెరికా దాసి అయిందని అనకుండా ఉండటం గమనార్హం; ఆ ధనాన్ని వినియోగం చేసుకోటంలో కొన్ని విచారాలు వస్తూ ఉండటంసహజం.

ఇంక, కొందరు కొందరు ఉద్యోగులసంఖ్యను తగ్గించవచ్చునని సలహాలు చెప్తూఉంటారు దానివల్ల లభించే ఆదాయం తక్కువైనా, అది పృష్ఠించే ఆనందతృప్తి హెచ్చు. ఉద్యోగుల సంఖ్యను తగ్గించేకన్న, వారిని సరిగా ఉపయోగించు కోటంద్వారా ప్రణాళిక సాధనలం కావచ్చు.

పంచవర్ష ప్రణాళికా సంఘం వారికి వచ్చిన మరొక పెద్ద సమస్య—భూ సంస్కరణలు-ఎవరికెంత భూమి ఉండాలి—సేద్యం వ్యక్తిగతంగానా, సహకార పద్ధతులపైనా, సమిష్టి విధానానుసరణంగానా అనేది ఇంకా తేలనిప్రశ్న. చైనక కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ఈ సమస్య చర్చకు వచ్చింది. ఒక్క రైతుల విషయమే పట్టించుకోవలసికాదు-పారిశ్రామికులు, వర్తకులు కూడా ఇట్టి సంస్కరణ క్రిందకు రావాలి అని అప్పుడు కొందరు సభ్యులువాదించారు. మరి పంచవర్ష ప్రణాళికలో నిర్ణయించబడున్న పారిశ్రామిక అభివృద్ధి విధానప్రకారం - ప్రభుత్వం కొందరు పారిశ్రామికులతో సహకారం చేసి లేక వారి సహకారంతో అభివృద్ధిని సాధించ బోతున్నది. ప్రభుత్వం స్థాపించబోయే "ఇనుము-ఉక్కు" పరిశ్రమ కేవలం జాతీయ పరిశ్రమ కాదు.

డబ్బుకు సంబంధించిన, భూమికి సంబంధించిన - సమస్యల నన్నింటిని ఆర్థికమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించటానికి పర్యటిస్తున్నారు. కాంగ్రెసు కార్యవర్గ సభకూడా ఈ విషయాలపైని ఈ తడవ ముఖ్య నిర్ణయాలను తీసుకోవచ్చు. ఇందుకు అవసరమైన రాజ్యాంగసవరణలను కూడా ఈ కార్యవర్గ సమావేశంలో నైనా లేక మరొక సమావేశంలోనైనా చర్చించటం సంభవం.

జొన్నలు రాగులు రవాణానిర్బంధాలురద్దు

హైదరాబాదు నూతన ఆహారవిధాన పర్యవసానం

హైదరాబాదు, ఆగస్టు 11: రేపటినుంచి అమలువందున్న హైదరాబాదు నికిందరాబాదువగరాలూ, ఆసరిహద్దుల నానుకొనియున్న 10 మైళ్లమేర ప్రాంతమూ మినహాయించి తక్కిన హైదరాబాదు సంస్థానమందంతటా జొన్నలూ రాగుల రవాణాపై అన్ని నిర్బంధాలూ తొలగింపబడినట్లు నేడు వెలువడిన సరఫరాశాఖ ప్రకటన ఒకటి తెలుపుతున్నది.

పిండి, మైదా, రవ, సాజ్జి మొదలైన గోధుమ సరఫరా రవాణా విక్రయాలపైనగూడ నిర్బంధాలు తొలగినట్లు అది చాటుతున్నది.

సంస్థాన ప్రభుత్వంవారు అవలంబించిన నూతన ఆహార విధాన పర్యవసానమే ఈ తొలగింపు.

'మైలో'ను విరివిగా కొనండి

మదరాసు, ఆగస్టు 11: ఇటీవల మార్పుచేయబడిన కొత్త ఆహారవిధానం కింద మదరాసు ప్రభుత్వం మైలో పంపిణీపై కంట్రోలు తీసివేసి, రేషనును తొలగించింది. కాని ధరకంట్రోలును తీసివేయలేదు. వినియోగదారుడు ఇంతకన్న ఎక్కువ కొనకూడదు అనే నియమమేమీ లేదు. ఎంతైనా కొనుక్కోవచ్చు.

2. వినియోగదార్లు చౌకధరకలభ మైలోను కొనుక్కోగలిగేందుకుగాను ప్రభుత్వం మైలో ధరలను తగ్గించటానికి నిశ్చయించి, టోకు వ్యాపారులకు ఇంపీరియల్ మణుగు రూ. 8-8-0 చొప్పున మైలోను అమ్మగలసిందిగా ఉత్తర్వు చేసింది. ఈవుత్తర్వు వెంటనే అమలులోకి వస్తుంది. టోకువ్యాపారుల వద్ద ఉన్న నిల్వసరకుకు ఈధర తగ్గింపు వర్తిస్తుంది. ఈ ధరతగ్గింపు మూలంగా, వినియోగదార్ల చిల్లరధర మదరాసు పడికి ఆరు అణాల ఆరుపైసలు ఉంటుంది. నికరమైన చిల్లరధరలు ఆయా ప్రాంతాల్లో రవాణా ఖర్చులు వగైరాలబట్టి తేడాగా ఉంటాయి. జిల్లా కలెక్టర్లు చిల్లరధరలను నిశ్చయించి, ప్రకటిస్తారు. కలెక్టరు నిర్ణయించిన ధరకన్న చిల్లరధర ఎక్కువ ఉండకూడదు.

మైలో పంపిణీపై కంట్రోలు, రేషను (ధర కంట్రోలు తప్ప) లేవు. కాబట్టి, సరసధర దుకాణాల్లోగాని లేక ఎవరైన వ్యాపారులుగాని కొత్త ధరల ప్రకారం మైలోను టోకు వ్యాపారులనుండికాని, కలెక్టర్లు నిర్ణయించిన చిల్లర ధరల ప్రకారం వినియోగదార్లకు మైలోను సప్లయి చేయవచ్చు.

3. ప్రభుత్వం వద్ద మైలో నిల్వసరకు తగినంతగా ఉన్నది. ఈ ధర తగ్గింపువల్ల కలిగే సౌకర్యాన్ని అదనుగా తీసుకొని, కావలసినంత సరుకును కొనుక్కోవాలని ప్రజలను ప్రభుత్వం కోరుతుంది. ధరబాగా తగ్గింపబడింది. కాబట్టి, వ్యాపారు లిదివరలో కన్న ఇక మైలో వ్యాపారాన్ని ఇంకెక్కువ దక్షతతో పూనుకొని, రాష్ట్రంలో ప్రతిచోట వినియోగదార్లందరికీ, సరసధరల దుకాణాల్లోనే కాక, ఇతర త్రోవలకూడా మైలోను సప్లయి చేయగలరని ప్రభుత్వం ఆశిస్తోంది. సరసధర దుకాణాల్లో మైలో ఇదివరలోవలెనే సప్లయి చేయబడుతూ ఉంటుంది.

మదరాసు ఆగస్టు 11: జాతీయ కేడెట్ కోర్ వైమానికశాఖ, మదరాసు వైమానిక దళానికి చెందిన కార్పొరల్ కేడెట్ డి. విర్లండ్, కేడెట్ గోపీబాధులు యునైటెడ్ కింగ్‌డం జాతీయ కేడెట్ కోర్ సమ్మేళనానికి ప్రతినిధులుగా వెళ్లి, ఇంగ్లండులో పంచారం చేసి ఈ నెల 10 వ తేదీన మదరాసుకు తిరిగివచ్చారు.

బంధుమిత్రవరము, కమాండింగ్ ఆఫీసరువారికి స్వాగతమిచ్చారు.

రాజకీయఖైదీల విడుదల ఆలోచన

మదరాసు, ఆగస్టు 11: ప్రస్తుత రాష్ట్రంలో కొరాగారములందుండే రాజకీయఖైదీల విడుదలగూర్చి రాష్ట్ర ప్రభుత్వం యింకా ఆలోచిస్తోందని తెలుస్తున్నది.

రాయలసీమలో క్షామ పరిస్థితులు

ప్రభుత్వంపై శ్రీ నాగిరెడ్డి విమర్శ

(స్వకీయ విలేఖరి)

చిత్తూరు, ఆగస్టు 9: చిత్తూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ యూజమాన్యమున పార్టీ కార్యదర్శి పి. నాగులగారి అధ్యక్షతక్రింద చిత్తూరు నీవానదిలో నిన్న సాయంత్రం గొప్ప బహిరంగసభ జరిగినది. కామ్రేడు డి. పి. రామయ్య, ఎమ్. ఎల్. ఎ, కామ్రేడు నాగిరెడ్డి, ఎమ్. ఎల్. ఎ, గార్లు ముదరాస్ బడ్జెటును గూర్చి రాయలసీమ క్షామ పరిస్థితులను గూర్చి ప్రసంగించారు.

ప్రథమమున మదరాసు విద్యార్థి ఫెడరేషన్ తరఫున రాయలసీమకు క్షామపీడితులకు సహాయం చేసే నిమిత్తం పంపబడిన డాక్టరు కృష్ణమూర్తి గారు ప్రసంగించారు.

డి. సీతారామయ్యగారు రాయలసీమలో, ప్రజల కష్టాలను గురించి యిలా చెప్పారు: తిండి, నీరు, లేక కష్టాలననుభవించ లేక ఇతర జిల్లాలకు వలసపోతున్నారు. బాయల్ పాడు తాలూకాలో చాలమంది ఆకలికి తాళలేక స్పృహతప్పి పడిపోవుచున్నారు. ఇటులనే చిత్తూరు తాలూకాలోను కొన్నిచోట్ల సంభవించుచున్నది. ఈ విషయమై రాజాజీ ప్రభుత్వం ఏమీ చేయజాలక పోయింది. కరువు పనులు జరుగుచున్నవని, కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలాడుచున్నది. అట్టిదేమి నిన్ను జరగడంలేదు. ఆంధ్రరాష్ట్రంవస్తే రాయలసీమ ప్రజలకు సంభవించిన ఈ కష్టాలన్ని తొలగును. అందుకై కృషి చేయవలెను," పిమ్మట నాగిరెడ్డిగారు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని యిలా విమర్శించారు: ఈ నాటి అసెంబ్లీ పైతిన్యంగల నిజమైన ప్రజాప్రతినిధి సభగానున్నది. అయితే ప్రభుత్వం మాత్రం నిజమైన ప్రజాస్వామిక ప్రభుత్వంగారు. ప్రజాప్రభుత్వమే అయిఉండిన బడ్జెటును కొన్నాళ్ళకు ముందే మూసిచ్చి యుండియుండును. స్వల్ప అవకాశంలో కూడా సాధ్యమైనంత వరకు బడ్జెటును చర్చించి లోపాలను చూపించినామ్రుగాని, ఏమి చేయజాలక పోతిమి. ఒక అంశను కూడా దిద్దలేక పోతిమి. ప్రజాసామ్యమును కాపాడడమే నిజమైన ప్రభుత్వం యొక్క ముఖ్యధర్మం. రాయలసీమలోను దక్షిణ ప్రాంతంలోనున్న క్షామం తాండవమాడు చుండగా దానిని నివారించక ముఖ్యమంత్రి రాజాజీగారు దైవము, నీతినియమములు, ధర్మము, శాంతి వీటిని గూర్చి మాట్లాడుతున్నారు. కాని ఆ నీతి నియమములను పరిపాలించడంలేదు. వీటిని గూర్చి మాట్లాడు హక్కు మీకు లేదని పలుమారు వారికి నేను చెప్పినాను. ప్రజల కష్టాలను గూర్చి మెమెంటో చెప్పినను పట్టించుకొనడం లేదు. జమీందార్లకిచ్చు 70 లక్షలును, తాలూకోడ్లకు ప్రత్యేకించిన 70 లక్షలును, గవర్నరుగారి ఇంటిలో ఎలెక్ట్రిక్ లిఫ్టుకు ప్రత్యేకించిన 88 వేలతో క్షామ పీడితులకెంత సహాయం చేయవచ్చును. క్షామమంటె నమ్మడం లేదు. ఇట్టి ప్రభుత్వం ప్రజలకు తటస్థించి యున్నది" ప్రభుత్వమును ప్రభుత్వంతో చేరిన కృషికోలూ పార్టీనీ తీవ్రంగా విమర్శించి, ప్రభుత్వ చేయదలచి యుండు పన్నులకమ్మతి తెలుపవలెనని కోరారు.

ప్రొద్దుటూరు మున్సిపల్ ఎన్నికలు

వాయిదా వేయాలని ప్రభుత్వానికి కౌన్సిల్ విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

ప్రొద్దుటూరు, ఆగస్టు 9: నిన్న సాయంకాలం 4 గంటలకు మునిసిపల్ కౌన్సిల్ జరూరు సమావేశం జరిగింది. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పాపాయ్యశ్రమునిరెడ్డిగారు సమావేశానికి హాజరు కానందున ఉపాధ్యక్షులు శ్రీ పాసా వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు.

ఓటర్ల పట్టీలు తయారు కానందువలను, తదితర కారణములవల్లను సెప్టెంబరులో జరుగవలసిన ప్రొద్దుటూరు మునిసిపల్ ఎన్నికలు వాయిదా వేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. యీ విషయంలో రాయబారం నడుపుటకు మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీయుతులు తల్లంపల్లన్నగుప్త వల్లంకొండ ఆదినారాయణగుప్తగార్లను నియమించిరి.

చాపరాల కృష్ణబ్రహ్మంగారి శిక్ష రద్దు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 10: శ్రీ చాపరాల కృష్ణబ్రహ్మంగారు శిరిపురం కో ఆపరేటివ్ సొసైటీ వ్యవహారముసక్రమంగా నిర్వహించటంలేదని, రసీదులు, నోటర్లు కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ గారి వద్ద దాఖలుచేయలేదనే నేరం క్రింద అడిమనలు ఫస్టు క్లాసు మేజిస్ట్రేటు గారు విధించిన శిక్షు అప్పీలులో గుంటూరుజిల్లా జడ్జిగారు రద్దుచేశారు.

శ్రీ చాపరాల కృష్ణబ్రహ్మంగారు యిదివరలో కొంతకాలము గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగానుండిన సంగతి పాఠకులకు విదితమే. స్వ. వి.

రాయలసీమలో ధరల పెరుగుదల గురించి ఆందోళనవద్దు

త్వరలోనే తగ్గిపోగలవని తిమ్మారెడ్డిగారి హామీ

తిరుపతి ఆగస్టు 10: "ఆహారధాన్యాల ధరలు పెరిగిపోతున్నవని ఆందోళన పడవద్దు. ధరలు ఒక వేళ పెరిగినా, ఆ పెరుగుదల ఆశ్చర్యగణించాల్సినంతగా ఉండదు" అని కృషికార్‌లోక్ పార్టీ జాయకుడు పి. తిమ్మారెడ్డిగారు ప్రకటిస్తున్నారు

"ప్రజల ఆదరాన్ని పొందగలిగిన కంట్రోలు రద్దు విధానాన్ని భగ్నం చేయాలని, రాజకీయ పార్టీలు అడ్డుపనిగా ప్రచారం సాగిస్తున్నాయి కంట్రోలు రద్దువల్ల ప్రజలు నాశనమౌతారు" అనే ప్రచారానికి ధరలుగాని, ప్రజసామాన్యంగాని కారణం కాదు. రాజకీయాధికారవ్యామోహమే. రాజకీయపార్టీలు యీ రకంగా ప్రజా విద్రోహకర ప్రచారమునకు పురికొల్పుతుండి. ఈ ప్రచారమును ఖండించుట అందరి విధ్యుక్త ధర్మం.

ధరలు ఆకస్మికంగా పెరగడానికి కొన్ని కారణాలు లేక పోలేదు. అయితే యీ హెచ్చు ధరలు ఎల్లకాలం ఉండబోవు. కావలసిన చోట్ల ఆహారధాన్యాలు ఏ విధంగానైనా సరిగా రవాణాకాక పోవడం, అధికలాభాలను సంపాదించాలని వర్తకుల దురాశ, బియ్యం కావలసిన చోట్ల బియ్యం పరపరా అవడం, జిల్లాలమధ్య రవాణాపై ఆర్థంలేని నిర్బంధాలు ఆహారధాన్యాల వ్యాపారానికి లైసెన్సులు, ధరల పెరుగుదలకు, యిత్యాది కారణాలు కొన్ని పేర్కొనవచ్చు.

తడుసు ప్రాంతాలలో ధరలు తగ్గడం, మిగులు ప్రాంతాలలో హెచ్చడం కన్పిస్తుంది. దీన్నిబట్టి, పరకు సప్లయి-గిరాకీ సూత్రాన్నిబట్టి ధరల పెరగడం తగ్గడం జరుగుతున్నట్లు స్పష్టమౌతుంది.

ప్రభుత్వం యిటీవల ఇతర ధాన్యాలధరలు తగ్గించడంబట్టి, యిప్పుడు జనసామాన్యం హెచ్చుధర బియ్యమునకు బదులు యీ ధాన్యములనే వాడుకొన్నారు. కొన్ని రాజకీయ పార్టీలకుట్రలకు ఉద్యతులయిపోయిన, క్రింది మెట్టుకు దింపబడిన ఉద్యోగులను, సుత్తి వ్యాపారం పోయిన వర్తకులను ఒక కంట జాగ్రత్తగా కనిపెట్టాలి" అని తిమ్మారెడ్డిగారు తమ ప్రకటనలో తెలిపారు.

స్టేట్సుకౌన్సిలు ఉప ఎన్నిక

కునిశెట్టి వెంకటనారాయణరావు ఎం. ఎల్. ఎ. యిలా ప్రకటిస్తున్నారు. పట్టాభిగారు మధ్యప్రదేశ్ గవర్నరుగా నియమింపబడినందున స్టేట్సుకౌన్సిలు లోయేర్పడిన ఖాళీని నింపుటకు జరిగే ఉపఎన్నికల సందర్భంలో, ఎన్నికను పోస్టల్ బాలెట్‌ద్వారా జరపడం, రాజ్యాంగవట్టానికి విరుద్ధం. ఎన్నికల ఆఫీసరు రహస్యపద్ధతిన బాలెట్ తీసుకోవచ్చు. ఇలాచేయక పోయినట్లయితే మంత్రివర్గపార్టీని బలీయం చేసుకొనడానికి యీ పద్ధతిని అనుసరిస్తున్నారని అనుకొనే వీలుంది. ఈ పోస్టల్ బ్యాలెట్ మిగిలిన అభ్యర్థులకు నష్టదాయకం గావచ్చు.

ధర్మాంబా కోఆపరేటివ్ స్టోర్సు మేనేజరు అరెస్టు

జామీనుపై విడుదల అక్రమంగా డబ్బు వాడుకొన్నట్లు నేరారోపణ

ధర్మవరము, ఆగస్టు 10: ఇచట ధర్మాంబా కోఆపరేటివ్ స్టోరు మేనేజరుగానుండిన బి. శివరావును దాదాపు 1250-0-0 రు. లు అక్రమముగా వాడుకొన్నాడని అధికారులు వారముక్రింద పోలీసువారి ఆధీనము చేశారు. తరువాతి పైశివరావుపరముగా బంధువులు శ్రీ ఎట్టిసంట్ల హనుమంతరావు, సంజీవరావుగారలు పైపైకమును అధికారులకు రెండుదినాలక్రింద చెల్లించగా, అధికారులు పైశివరావును వదలవలె వరస్టేషనరీ సబ్‌మాజిస్ట్రేటుకోర్టులో దనీ ఖాస్తు పెట్టుకొనియుండిరి. విన్న నీతనిని సబ్ మేజిస్ట్రేటు పూచీపై వదలివేశారని అనుకొనే వీలుంది. ఈ పోస్టల్ బ్యాలెట్ మిగిలిన అభ్యర్థులకు నష్టదాయకం గావచ్చు.

భద్రాచలంలో 6 దుక్కుల వర్షం

భద్రాచలం, ఆగస్టు 10. కడచిన 80 గంటల్లోనూ యీ ప్రాంతంలో 6 దుక్కుల వర్షం కురిసింది. ఏజెన్సీ ప్రాంతాలలో 20 రోజులుగా వర్షం కోసం తపించిపోతూన్న రైతులకు, యీవర్షం ఎంతో ఆహ్లాదంకలిగించింది. ఈవర